చెత్త నిల్వలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలో చెత్త నిలువలు లేకుండా ఎప్పటికప్పుడు సేకరించి డంప్ యార్డుకు తరలించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్ అన్నారు. శనివారం పాకాల రోడ్ లోనే చెత్త డంప్ యార్డును మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజని కిషన్, కమిషనర్ శ్రీనివాస్ సందర్శించారు. యార్డులో పేరుకపోయిన చెత్తను జేసీబీతో చదును చేసే పనులను పరిశీలించారు. వర్షాకాలంలో ఎక్కడ చెత్తాచెదారం కనిపించకుండా పారిశుద్ధ్య నిర్మూలన మీరు చర్యలు చేపట్టాలని, చెప్తా పేరకపోకుండా ఎప్పటికప్పుడు వాహనాల ద్వారా డప్పు యార్డుకు తరలించాలన్నారు. డంపు యార్డులో పేరుతో పైన చెత్తను రీసైక్లింగ్ చేసి నిల్వలు పేరుకుపోకుండా పనులు చేపట్టాలని అన్నారు. వర్షాకాలంలో చెత్తాచెదారం డ్రైనేజీ నిల్వ కావడం వల్ల దోమలు ఇతర అంటూ వ్యాధుల భారిన పడి ప్రజలు అస్వస్థకు పోయే అవకాశం ఉందన్నారు. ముందస్తు పారిశుద్ధ్య నిర్మూలన పనులు చేపట్టినట్లయితే ప్రజలు ఈ ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారని అన్నారు. ఇందుకోసం కమిషనర్, సానిటరీ ఇన్స్పెక్టర్ సిబ్బంది పనులను పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయస్థాయి ఉపకార వేతనానికి విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కొంకపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి గద్దల సంతోష్ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలో ఉతీర్ణుడై ఉపకార వేతనం పొందటానికి అర్హత సాధించాడు.



ఈ సందర్భంగా ఉపకార వేతనం పొందిన విద్యార్థిని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షపతి, గ్రామ ఎంపీటీసీ మోహన్‌రావు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ స్వప్న, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ స్కాలర్షిప్ ద్వారా ప్రతి సంవత్సరం 12వేల చొప్పున నాలుగేండ్లు వస్తాయని తెలిపారు.

జాతీయ స్థాయి పోటీలకు నెక్కొండ విద్యార్థి ప్రాజెక్టు

నవతెలంగాణ-నెక్కొండ

ఇన్స్పైర్ మనక్-2024 పోటీల్లో భాగంగా జాతీయస్థాయి పోటీల్లో నెక్కొండ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి తయారు చేసిన ప్రాజెక్టు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎం. రంగారావు తెలిపారు. నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి నిఖిల్‌వర్మ రివర్ రెన్యూ రోవర్ (రివర్ క్లీనర్ బోట్)పై అంశంలో ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. గైడ్ టీచర్ విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో



విద్యార్థి నిఖిల్ వర్మ ప్రాజెక్టును తయారు చేశారన్నారు. ప్రస్తుత నాగరిక ప్రపంచంలో ప్లాస్టిక్ వినియోగం బాగా పెరిగిపోయిందని, విచ్చలవిడి ప్లాస్టిక్‌ను తగ్గించడానికి రివర్ క్లీనర్ బోట్ అనే పరికరం ద్వారా నది నీటిని వడబోయడం వలన పేరుకుపోయిన ప్లాస్టిక్‌ను తగ్గించదానికి అవకాశం ఉంటుందని గైడ్ టీచర్ వివరించారు. దీంతో నది నీటిని వడపోయబడి నీటిలో జీవ రాశికి ఎలాంటి హాని కలుగదని గైడ్ టీచర్ సూచించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్టు కు రూపకల్పన చేసిన గైడ్ టీచర్‌ను, విద్యార్థిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

భారీగా పీడీఎస్ బియ్యం స్వాధీనం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏబీ తండా శివారు ఉట్టితండాలో టాస్క్ ఫోర్స్ పర్వతగిరి పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం అర్ధరాత్రి భారీగా రేషన్ బియ్యం పట్టుకున్నట్టు ఎస్సై వెంకన్న తెలిపారు. పరకాలకు చెందిన పస్కం రమేష్ అనే వ్యక్తి చుట్టుపక్కల గ్రామాల్లో రేషన్ బియ్యం సేకరించి తండాలో డంపింగ్ చేశారనే పక్కా సమాచారం మేరకు దాడులు చేసి పట్టుకున్నట్టు చెప్పారు. ఈ



తనిఖీలో 120క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకుని, రమేష్‌పై కేసు నమోదు చేశారు. బియ్యం విలువ రూ.3,12,000 విలువ ఉంటుందని, బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పగించనున్నట్లు ఎస్సై తెలిపారు.

స్వీకరించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి

నవతెలంగాణ-వరంగల్

దివ్యాంగులకు, వయోవద్ధులకు నిర్వహించిన ప్రత్యేక ప్రజవాణిలో స్వీకరించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ సంధారాణి ఆదేశించారు. శనివారం నిర్వ హించిన గ్రీవెన్స్‌కు అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి మధురిమ హాజరై దివ్యాంగుల నుంచి దరఖా స్తులను స్వీకరించారు. ప్రజా వాణిలో మొత్తం దరఖా స్తులు (15) రాగా అందులో 5అర్జీలు ఉపాధి కల్పన శాఖకు



సంబంధించినవి, 3-డీఆర్డీఓ,03-సంక్షేమ శాఖ, 2 పోలీస్ శాఖ,1 ఎస్సి కార్పొరేషన్, 1జిడబ్ల్యూ ఎంసీకి సంబంధించనవి ఉన్నాయి. వాటిని ఆయా శాఖలకు ఎండార్స్ చేస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, వద్ధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ సర్వే త్వరగా పూర్తి చేయాలి

-జడ్పీ సీఈవో రాంరెడ్డి

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని ఆయా గ్రామాల్లో జరుగుతున్న మిషన్ భగీరథ నల్లా కలెక్షన్లపై సర్వే వెంటనే పూర్తి చేయాలని జెడ్పీసీఈవో రాంరెడ్డి అన్నారు. జిల్లాలో కొనసాగుతున్న మిషన్ భగీరథ సర్వేలో భాగంగా సర్వే అతి తక్కువ శాతం పూర్తయిన మండ లాలను ఆయన శనివారం సందర్శించారు. అందులో భాగంగానే మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సంద ర్శించి సర్వేలో జాప్యానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.



మండలంలో మొత్తం నల్లా కలెక్షన్లు 8911 ఉండగా 7207 నల్లా కలెక్షన్లపై సర్వే రిపోర్టు ప్రకారం పూర్తయిందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న 1704 నాల్లా కలెక్షన్లను పంచాయతీ కార్యదర్శుల సహకారంతో వెంటనే పూర్తి చేసి, గ్రామాల వారిగా సర్వే 100శాతం పూర్తయినట్లుగా సర్టిఫికెట్లు అందించాలన్నారు.అనంతరం కార్యాలయ రికార్డులను తనిఖీ చేసి హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. కార్యాలయ ఇబ్బందితో మాట్లాడి, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈగల భారతి, ఎంపీఓ పసరగొండ రవి, పర్యవేక్షకులు వెంకటేశ్వరరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పథ్వీరజ్, ఆఫీస్ సబార్డినేట్స్ సుజాత, చంద్రమోహన్, రమేష్ లతోపాటు కంప్యూటర్ ఆపరేటర్ గుణశ్రీ పాల్గొన్నారు.

అధ్యాపకుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని బుధరావుపేట ఆదర్శ పాఠశాలలో పిజిటి ఫిజిక్స్ సబ్జెక్టును ఆంగ్ల మాధ్యమంలో గంటల ప్రాతిపదికన బోధించేందుకు అర్హత కలిగిన అధ్యాపకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ పెరుమాండ్ల సధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ ఫిజిక్స్, బీఈడీ ఇతర అర్హతలు కలిగిన అధ్యాపకులు తమ బయోడేటాతో పాటు అన్ని సర్టిఫికెట్ల జిరాక్స్‌లతో 24-6-2024 బుధవారం కళాశాలలో సంప్ర దించాలని కోరారు.

హలో.. రెవెన్యూ ఆఫీస్ నుంచి..

ఫోన్‌లోనే రేషన్‌కార్డు దరఖాస్తులపై విచారణ

కార్యాలయం దాటని రెవెన్యూ సిబ్బంది

ఆందోళనలో వినతిదారులు

నవతెలంగాణ-వరంగల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రజాపాలన కార్యక్రమం ద్వారా రేషన్‌కార్డులు లేని వారి కోసం వినతులను కోరింది. దీంతో రేషన్‌కార్డులు లేని వారు ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్నారు. అయితే రేషన్‌కార్డులు మంజూరు చేసేందుకు రెవెన్యూ సిబ్బంది విచారణ కోసం వినతిదారుల ఇంటికి వెళ్లి వారి కుటుంబ పరిస్థితి, వారు దరఖాస్తు చేసుకున్న ప్రాంతంలోనే ఉంటున్నారా లేదా అని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి సమాచారం తెలుసుకోవాల్సి ఉంది. కానీ వరంగల్ తహసీల్దార్ కార్యాలయంలో మాత్రం అందుకు విరుద్ధంగా రెవెన్యూ సిబ్బంది కార్యాలయంలోనే కూర్చొని వినతిదారులకు ఫోన్ చేసి విచారిస్తున్నట్టు సమాచారం. దీంతో వినతిదారులు ఆందోళన చెందుతున్నారు. రెవెన్యూ కార్యాలయం నుంచి కొత్త ఫోన్ నెంబర్‌తో 'హలో మేము రెవెన్యూ కార్యాలయం నుంచి మాట్లాడుతున్నాం' అంటూ మీరు రేషన్‌కార్డుకు దరఖాస్తు చేసుకున్నారా.. అని రెవెన్యూ సిబ్బంది ప్రశ్నిస్తుంటే వినతిదారులకు ఫోన్‌లో వినబడి వినబడక, ఈ నెంబర్



ఎక్కడిదని ఆలోచిస్తూ ఆందోళనకు గురవుతున్నారు. తాజాగా ఓ వినతి దారుడు ఫోన్‌లో వాయిస్ కరెక్టుగా వినబడక మేము వేరే ఊరిలో ఉన్నామని చెప్పడంతో రెవెన్యూ సిబ్బంది దరఖాస్తుదారుడు చేసుకున్న ప్రాంతంలో వినతిదారుడు లేడని రాసుకున్నట్టు తెలుస్తోంది. దీంతో ఇలా చాలా మంది అర్హులకు రేషన్‌కార్డుల మంజూరు దూరమయ్యే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు పట్టించుకొని క్షేత్ర స్థాయిలో సిబ్బంది వెళ్లి విచారణ జరిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పేపర్ లీకేజీకి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- నీట్ చైర్మన్ రాజీనామా చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రంగయ్య

నవతెలంగాణ కాశిబుగ్గ

నీట్ పేపర్ లీకేజీకి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్. రంగయ్య అన్నారు. శనివారం నగరంలోని ఉర్సుగుట్ట సీపీఐ(ఎం)కార్యాలయంలో జరిగిన స్టడీ సర్కిల్ కార్యక్రమానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రంగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్షను తక్షణమే రద్దు చేసి, పేపర్ లీకేజీ ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. మే 5న దేశవ్యాప్తంగా జరిగిన నీట్ పరీక్షలు దాదాపు 24 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాయగ జూన్ 4న విడుదలైన ఫలితాలల్లో గతంలో ఎప్పుడూ లేని విధంగా 67మందికి 720/720 టాప్ స్కోర్ వచ్చిన 67మందిలో ఆరుగురు హర్యానాలోని ఒకే పరీక్ష కేంద్రంలో పరీక్ష రాయడంతో పలు అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. నీట్ పరీక్షకు ఒక రోజు ముందే మే 4న పక్కా ప్లాన్ ప్రకారం పేపర్ లీక్ చేయడం, ఇందుకోసం బీహార్ కు చెందిన ముఠా 35 మంది విద్యార్థుల నుండి రూ.30 లక్షల చొప్పున భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసినట్లు తేలిందని తెలిపారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని, విద్యార్థుల జీవితాలతో అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చెలగాటం ఆడాయని ఆరోపించారు. కేంద్రం అసమర్థత, అధికారుల అలసత్వం కారణంగా లక్షలాది మంది నీట్ పరీక్షను రాసిన విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందని అన్నారు. దీనిపై ప్రధాన మంత్రి మోడీ నోరు మెదపడం లేదని, ఇప్పటికైనా ఈ లీకేజీ ఘటనపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష లీకేజీకి బాధ్యత వహించి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చైర్మన్ రాజీనామా చేయాలని



డిమాండ్ చేశారు. అలాగే వైద్య విద్య ప్రవేశ పరీక్షను రాష్ట్రాలకు అప్పగించాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని రంగయ్య డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు బాబు, జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి కుమార్, ఎండి బషీర్, ప్రజా సంఘాల నాయకులు వల్లదాసు దుర్గయ్య, యారా ప్రశాంత్, సాంబమూర్తి, ఆవుల ఉదయ్, భవాని, తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సంస్థను రద్దు చేయాలి

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సంస్థను రద్దు చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ (ఏఐఎస్‌బీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాకీంనవీద్ డిమాండ్ చేశారు. శనివారం ఎల్బీనగర్‌లో జరిగిన ఏఐఎస్‌బీ గ్రేటర్ వరంగల్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన హాకిమ్ నవీద్ మాట్లాడుతూ నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన అవకతవకాలు బహిర్గతం కావద్దనే దురుద్దేశంతో సార్వత్రిక ఎన్నికల ఫలితాలు విడుదలైన రోజునే నీట్ పరీక్ష ఫలితాలను ఆగమేఘాలమీద విడుదల చేసి విద్యార్థుల దష్టిని మళ్లించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఎన్ టి ఏ వైఫల్యం వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో నెట్టి వేయబడిందన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కన్వీనర్ రోహిత్ నాయకులు అఖిల్, సుమన్, రాజు, సాయి, హరీష్ పాల్గొన్నారు.

ఆదివాసీలకు ఇంటి స్థలాలు వచ్చే వరకు పోరాడుదాం

-సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి

నవతెలంగాణ-వెంకటాపురం

ఆదివాసీ కుటుంబాలకు ఇంటి స్థలం వచ్చేవరకు ప్రభుత్వంపై పోరాడుదమని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, ములుగు జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బీరెడ్డి సాంబశివ అదివాసీలకు హామీ నిచ్చారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం బోదపురం పంచాయితీలోని ప్రభుత్వ స్థలంలో 150 కుటుంబాలకు చెందిన గిరిజనులు ఇంటి స్థలం కోసం పాకలు వేసుకున్నారు. 4రోజులుగా ఆదివాసీలు చేస్తున్న గుడిసెల పోరాటాన్ని శనివారం సీపీఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి, బీరెడ్డి సాంబశివ సందర్శించి వారి పోరాటానికి మద్దతు తెలిపారు. సీపీఐ(ఎం) పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్పొరేట్ సంస్థలకు వేలాది ఎకరాలు దరాదత్తం చేస్తున్న ప్రభుత్వాలు నిరుపేదలకు సెంటు భూమి, నీడ కోసం ఇవ్వడానికి ఇబ్బందులు



పడుతుందని విమర్శించారు. అదివాసీలకు ఇంటి స్థలందక్కే వరకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు కట్ల నర్సింహచారి, పర్షిక కష్ణ, పాండా శ్రీను, తోటపల్లి రాము పాల్గొన్నారు.

గ్రామాల్లోని సమస్యలపై దృష్టి పెట్టాలి

అధికారులు నివేదిక సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు

గ్రామాలలో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టాలని గ్రామాలలో స్థానికంగా ఉండే సమస్యలు వనరులు జీవనోపాధిలపై నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. తన చాంబర్ నుండి జిల్లా అధికారులతో గూగుల్ మిట్ (వీడియో కాన్ఫరెన్స్) నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న (9) మండలాల్లోని ప్రతి గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలపై వనరులపై జీవన ఉపాధిపై నివేదికలు సిద్ధం చేయాలనీ అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి, గ్రామస్థాయి అన్ని శాఖల అధికారులతో ప్రత్యక్ష సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని ఈ సమావేశాల ద్వారా స్థానిక గ్రామాలలో ఉన్న ప్రధాన సమస్యలు, గ్రామీణ ప్రాంత వనరులు, వారి జీవన ఉపాధి,



గ్రామస్తుల ప్రధాన అవసరాలు, విద్య ఆరోగ్యం పౌష్టిక ఆహారం స్కిల్ డెవలప్మెంట్ వ్యవసాయం హార్టికల్చర్ పశుపోషణ మత్స్య సంపద వంటి అన్ని రంగాల వివరాలు నివేదికలో పొందుపరిచి తమకు సమర్పించాలని సూచించారు. అధికారులు సమర్పించిన నివేదికలను డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందని అవసరమైన సమయంలో ఉన్నత అధికారులు, ప్రముఖ స్వచ్ఛంద సంస్థలు, సిఎస్ఆర్ ఫండ్ వంటి అవసరాలలో పిపిటి ద్వారా ములుగు జిల్లాలోని గ్రామాల వారి పరిస్థితిలను సులభంగా వారికి అర్థమయ్యే రీతిలో వివరించి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామాలలోని ప్రజలకు సులువైన పద్ధతిలో జిల్లా యంత్రాంగం ఏ విధంగా మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుంది, స్థానిక యువతకు ఎలాంటి నైపుణ్యాలు నేర్పించాల్సి ఉంటుంది, మహిళలకు ఎలాంటి కుటీర పరిశ్రమలు నెలకొల్పాలసి ఉంటుంది అనే తదితర అంశాలు ఈ నివేదిక ద్వారా తెలుసుకునే ఆవశ్యకత ఉంటుందని తెలిపారు. ఈ గూగుల్ మిట్ (వీడియో కాన్ఫరెన్స్)లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, డిఆర్‌డిఓ శ్రీనివాస్‌కుమార్, డీఎంహెచ్‌ఓ అప్పయ్య డి డబ్ల్యు ఓ స్వర్ణలత లెనిన, డీఈవో పాణిని, డిసిఓ సర్దార్‌సింగ్, మత్య శాఖ అధికారి శ్రీపతి, డీపీఓ విజయచంద్ర, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలలో ప్రవేశాలు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు హకీంపేట్, కరీంనగర్ ఆదిలాబాద్ స్పోర్ట్స్ పాఠశాలలో అడ్మిషన్స్ కొరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో స్పోర్ట్స్ సెలక్షన్ నిర్వహించినట్లు ఎంఈఓ యాప సాంబయ్య, ఎంపీడీవో సుమనవాణి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ నెల 24వ తేదీన సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఈవెంట్స్ (బ్యాటరీ టెస్ట్)లు నిర్వహించనున్నట్లు తెలిపారు. 800 మీటర్స్ పరుగు పందెం, షటిల్ రన్ 6/10, స్టాండింగ్ బ్రాండ్ జంప్, వర్టికల్ జంప్, ఫ్లెక్సీబిలిటీ, ఎత్తు బరువు, మెడిసిన్ బాల్ (1 కేజీ), 30 మీటర్ల ఫ్లేయింగ్ స్టార్ట్‌లు పైన తెలిపిన ఈవెంట్స్ అన్నీ పూర్తిచేసినా విద్యార్థులకు పది పాయింట్లు సాధించిన వారిని జిల్లా స్థాయి సెలక్షన్‌కు, జిల్లాస్థాయి సెలక్షన్లో 10 పాయింట్లు సంపాదించిన విద్యార్థులను రాష్ట్రస్థాయి సెలక్షన్ పంపించినట్టు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఏజెన్సీలో మండలాధికారుల విస్తృత పర్యటన

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని అటవీ ఏజెన్సీ ప్రాంతాలు బంధాల, బొల్లెపెల్లి, పోచాపూర్ ఆదివాసి గ్రామాలను శనివారం స్థానిక తహసిల్దార్ తోట రవీందర్, మండల ప్రత్యేక అధికారి అల్లెం అప్పయ్య, ఎంపీడీవో సుమనా వాణి విస్తృతంగా పర్యటించారు.



వచ్చే వర్షాకాల సీజన్‌లో రవాణా సౌకర్యాలు సరిగా ఉండవు, వర్షాలు బాగా కురిసినప్పుడు వరదలు వచ్చే అవకాశం ఉన్న గ్రామాలను సందర్శించి పరిశీలించారు. బాగోగులను అడిగి తెలుసుకున్నారు. పోచపూర్ వద్ద ఉన్న హై లెవెల్ బిడ్జి, లో లెవెల్ బిడ్జిలను పరిశీలించారు. అనంతరం బొల్లెపల్లి ప్రైమరీ స్కూల్లో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల మరమ్మతులను పరిశీలించారు. నాణ్యత లోపిస్తే కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కొడిశల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ తోట రవీందర్, ప్రత్యేక అధికారి జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య, ఎంపీడీవో సుమన వాణి, ఎంపీఓ శ్రీధర్‌రావు, డాక్టర్ పవన్, పంచాయతీ సెక్రటరీ రమేష్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మలేరియా పట్ల జాగ్రత్తలు పాటించాలి

జిల్లా టీబి, మలేరియా, లేప్రసి ప్రోగ్రాం ఆఫీసర్ పి రవీందర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రజలు వర్షాకాలంలో మలేరియా జ్వరాలపై జాగ్రత్తలు పాటిస్తూ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా టీబి, మలేరియా, లేప్రసి ప్రోగ్రాం ఆఫీసర్ పి రవీందర్ సూచించారు. శనివారం మండ లంలోని పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ మధు ఆధ్వర్యంలో దేవునిగుట్ట అనే గొత్తికోయ గ్రామాన్ని సందర్శించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ



సందర్భంగా డాక్టర్ రవీందర్ హాజరై మాట్లాడుతూ ఇంటి ఆవరణ, పరిసరాలు, వీధుల్లో చెత్తా చెదారం, పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రపరచుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించిన దోమ తెరలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నర్సింగరావు, ల్యాబ్ టెక్నీషియన్ నర్సింగరావు, హెల్త్ సూపర్ వైజర్ పుష్ప, ఏఎన్ఎం సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తాం

సీఐ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్

నవతెలంగాన-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

ఇసుక లారీలతో మత్యువాత పడిన బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఏటూరు నాగారం ఐటీడీఏ ముందు జాతీయం రహదారిపై బాధిత కుటుంబ సభ్యులు బైఠాయించి ఆందోళన చేపట్టారు. 4నెలల క్రితం జీడివాగు ప్రాంతంలో గుర్తు తెలియని ఇసుక లారీ ఢీకొని బోడ శ్రీను, బందెల సాంబయ్య మతి చెందగా



ఇప్పటి వరకు కూడా పోలీసులు ఇసుక లారీలను గుర్తించలేదని, తమ కుటుంబానికి ఎలాంటి న్యాయం జరగలేదని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్లు ఆందోళనకారులకు వద్దకు చేరుకుని నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. కాగా బాధితులు వారి ఆవేదనను పోలీసులకు మొరపెట్టుకున్నారు. స్పందించిన పోలీసులు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు.

సీఐ శంకర్‌కు సత్కారం

నవతెలంగాణ-ములుగు



ములుగులో నూతనంగా సీఐగా బాధ్యతలు చేపట్టిన శంకర్‌ను, ఎస్సై వెంకటేశ్వంరావులను తెలంగాణ ప్రజా సేనా వ్యవస్థాపకులు బొమ్మ కంటి రమేష్‌వర్మ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువాతో సన్మా నించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సేన ప్రజాసేన నాయకులు మూడెం శంకర్ గౌడ్, గొట్టేముక్కుల ఈశ్వరక్క, బోయిని సదన్న, బొట్ల రాజన్న, బొచ్చు సాంబయ్య, సంపత్, అమ్మ పాట తిరుపతన్న పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT WARANGAL
O.S.NO. 471 OF 2022 (NEW)
O.S.NO. 90 OF 2015 (OLD)

Between :
T. Madan ...Plaintiff
AND
Gaddam Swamy ...Defendant

To
Defendant: Gaddam Swamy, S/o. Venkataiah, Age:62 years, Occ: Retd. Employee, C. 0/o.Regional Eye Hospital, Autonagar, Warangal Town and District

NOTICE

That the above plaintiff has filed the above Suit for Recovery of Money against the you in which you have contested the suit by filing your written statement earlier and at present the suit is coming for trial, whereas while we tried to serve the copy of PW-1 Chief Affidavit on your previous counsel, he reported NO INSTRUCTIONS FROM MY CLIENT. Hence the Hon'ble Court has ordered this substitute service through the publication for your appearance. The above case is posted to **25-07-2024** for your appearance before the above court **at 10.30 a.m.** So you are required to appear on the said date either in person or through an advocate to answer the claim failing which matter shall be heard and decided exparte.

(BY ORDER OF THE COURT)
BHOOPATHI SHANKAR
ADVOCATE
H.No. 3-4-309/3, New Raipura, Hanamkonda City & District,
Date:23-06-2024 **Cell:9866613703**

SUMMONS, NOTICES AND FIXING OF DATES, PLACE ETC IN CONNECTION WITH THE DHR
(Rule 50 of the A.P. Chit Funds Rules,2008)
IN THE COURT OF THE ADDITION AL JUDICIAL FIRST CLASS MAGISTRATE AT: BHONGIR
E.P.No. 12 OF 2017
IN
AA/CF.No. 40 OF 2015

Between :-
M/s. PADMODAYA CHIT FUND PVT. LTD., BHONGIR, Represen ted by its Foreman cum Mana ging Director Smt. A. Sulochana
.....Petitioner/Decree Holder
AND
1). JDR NO.2, V.Machender, S/o. Buchaiah, Age: 49 years, Occ: Assi stant Engineer, AE/OP/,TSS CPDCL (TSTRANSCO) Chowtu ppal, Yadadri - Bhongir Dist: .Cell No.9440813597 & Cell No.94408 13602.
2). JDR NO.3, Puntikura Ramesh S/o.Narsaiaah age: 43 years Occ: Electrical Khalasi P.F.No.1160 6332, South Central Railway, Rail way Station Ramagundam Karim Nagar Dist. Cell No.9247875015.
3). JDR NO.4, Chada Balamani W/o Balrajul Aged about 63 years Occ: Atttender TSSCPDCL (TSTRANSCO) ADE/OP/TSSCPDCL, Bhongir, Dist: Yadadri Bhongir. Yadadri - Bhongir Dist. Cell No. 9652713817.
4). JDR NO.5, Shevelli Sudharshan Rao S/o Ganesh Rao Aged about 63 years Occ: Tech-1 Desiel Loco Shed South Central Railway Khajipet Wara ngal, Dist. Cell: 9207202814.
..Respondants/Judgement Debtors

Whereas the Decree Holder i.e, M/S. Padmodaya Chit Fund Pvt., Ltd., filed the E.P against all the Judgement Debtors for nonpay ment of E.P amount U/S 32 of Chit Fund Act, 1982 You are here by required to appear before the Additional Judicial First Class Magistrate, at Bhongir in person or by Advocate duly on 10-07-2024 at 10:30 A.M, at Additional Judicial First Class Magistrate, Bhongir as to show cause why this application should not be compiled with that we may cause for to be done. And also take notice that in default of your appearance is made on the above mentioned date and time and no counter is filed the case will be disposed off on its merits as exparte.

// By order of the Hon'ble Principal Junior Civil Judge at Bhongir //

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం | జూన్ 23, 2024 | www.navatelangana.com
2

రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలన

- **టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు**



శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకు అందజేశామన్నారు అనంతరం గడిచిన రెండున్నర సంవత్సరాల నుంచి సిపిఓ లుగా

నవతెలంగాణ-నయీంనగర్

రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజక పాలన సాగిస్తుందని తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్‌బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ రవీందర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 396 కో-ఆపరేటివ్ బ్యాంకులు, 823 సహకార సంఘాల ద్వారా 7,75,000 మంది రైతులకు రూ.5048.01 కోట్ల బకాయి ఉందన్నారు. అలాగే ఒక వరంగల్ జిల్లా డిసిసి బ్యాంక్ సంబంధించిన 78432 మంది రైతులకు రూ.529.44 కోట్ల ఉందని ఈ వివరాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఈనెల 21న వ్యవసాయ

వివిధ డీసీసీబీ నుంచి ఉద్యోగరీత్యా మన జిల్లాకు బాధ్యతలు నిర్వ హించి నేడు బదిలీపై డీసీసీబీలకు వెళ్లనున్న సిపిఓ లకు సన్మానం చేసి వీడ్కోలు పలికారు. అదేవిధంగా వివిధ డీసీసీబీల్లో పనిచేసి సొంత జిల్లాకు వస్తున్న సిపిఓలకి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో బ్యాంకు డైరెక్టర్లు సంపల్లి నర్సింగారావు, కక్కిరాల హరిప్రసాద్, కే. నరేందర్, చెట్టుపల్లి మురళీధర్, యెలుగం రవితేజ, అన్నమనేని జగన్ మోహన్ రావు, చాపల యాదగిరిరెడ్డి, డీసీసీ బ్యాంక్ సీఈఓ ఎండీ.వాజిర్ సుల్తాన్, సిపిఓస్ రోహిణి, దమయంతి, కురువనాయక్, రాజశేఖర్, నవీన్, కళ్యాణి, రాధిక, అశోక్, మధుసూదన్, గంప స్రవంతి, గొట్టం స్రవంతి, కృష్ణమోహన్, రాజు, బ్యాంకు మేనేజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ మీటర్లు బిగించుకోవాలి

- **ఎన్‌పీడీసీఎల్ విజిలెన్స్ ఏడి రఘు**



నవతెలంగాణ-శాయంపేట

విద్యుత్ శాఖ నుండి అధికారికంగా అందజేస్తున్న విద్యుత్ మీటర్లను ప్రతి ఇంటికి బిగించుకోవాలని ఎన్‌పీడీసీఎల్ విజిలెన్స్ ఏడి రఘు దళిత కాలనీవాసులకు సూచించారు. శాయంపేటలోని దళిత కాలనీవాసులకు అధికారులతో కలిసి విద్యుత్ మీటర్లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీ రఘు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీ పథకాలలో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తుందని అన్నారు. దళిత, గిరిజన కాలనీవాసులు తమ ఇంటికి విద్యుత్ వినియోగం కోసం రూ.1,080 చెల్లించి మీటర్ బిగించుకోవాలని, జీరో కరెంట్ బిల్లు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు కూడా సహకరించి మీటర్లు బిగించుకునేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఏఈ లు శ్రీధర్, శంకరయ్య, లైన్మెన్ సంతోష్, జేఎల్ఎంలు విష్ణు, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

అన్నదాతల శ్రేయస్సే కాంగ్రెస్ లక్ష్యం



నవతెలంగాణ-ఆత్మకూర్

రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని, రైతుల పక్షపాతి సీఎం రేవంత్‌రెడ్డి అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతూ రైతులకు ఏక కాలంలో రూ.2లక్షల రైతు ఋణ మాఫీ చేస్తామని గతంలో చెప్పిన విధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయుటకు నేడు క్యాబినెట్ తీర్మానించి నందుకు గాను ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నేత చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

మండల కేంద్రంలో సోసైటి చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని నీరుకుళ్ళలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు అర్షం వరుణ్ గాంధీ ఆధ్వర్యంలో, కటాక్షపూర్‌లో కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి ఎం.ఎ.గఫూర్ అధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు నేతల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, పిఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, పిఏ సీఎస్ డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి, నాయకులు బీరం సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, అల్వాల రవి, తనుగుల సందీప్, మండల నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్, షామెల్, వెంకటేశ్వర్లు, సతీష్, మాజీ సర్పంచ్‌లు, గ్రామ అధ్యక్షులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

సాకేత స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి



నవతెలంగాణ-కమలాపూర్

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న సాకేతస్కూల్ గుర్తింపును రద్దుచేయాలని డీఎస్‌పి విద్యార్థి సంఘం మండల కన్వీనర్ శ్రావణ్ అన్నారు. శనివారం మండలంలోని అంబాల శివారులో సాకేత పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్‌లు అమ్ముతున్నారని డీఎస్‌పి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు అమ్మకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ కూడా నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు యూనిఫామ్‌లు అమ్ముతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్‌స్కూళ్లలో అధిక ఫీజులు వసూలు చేస్తూ పాఠ్యపుస్తకాలు యూనిఫాంలో పేరట అధిక డబ్బులు వసూలు చేస్తున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి ఎంఈఓ రాంకిషన్‌రాజ్ పాఠశాలలో అమ్ముతున్న పుస్తకాలు, యూనిఫాంలు సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సాకేత ప్రైవేటు స్కూల్‌లో యూనిఫాం, పాఠ్య పుస్తకాలు అమ్ముతున్నారని డిఎస్‌పి విద్యార్థి సంఘం ఫిర్యాదు మేరకు పాఠశాలలో తనిఖీ చేసి అందుబాటులో ఉన్న పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ నియమ, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు ఉంటాయని పాఠశాల యాజమాన్యాన్ని హెచ్చరించారు. నివేదికను జిల్లా విద్యాధికారికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు శివ పాల్గొన్నారు.

శిశుమందిర్ నిర్మాణంలో డాక్టర్ నేదునూరి కీలకం



నవతెలంగాణ-హసన్‌పర్తి

సమాజం సురక్షితంగా అభివృద్ధిపథంలో నిలబడాలంటే ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని విద్యాభివృద్ధి కోసం మండల కేంద్రంలో సరస్వతీ విద్యా మందిరాన్ని నిర్మించి అందులో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ ఎందరినో తీర్చిదిద్దిన చరిత్ర నేదునూరి బలరాం ది అని డీబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో అనారోగ్యంతో తుది శ్వాస విడిచిన నేదునూరి బలరాం భౌతిక దేహాన్ని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి నేదునూరి రాజ మౌళితో కలిసి ఆయన సందర్శించి పూలమాల వేసి నివాళలర్పించి సందేశాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట స్థానిక కార్పొరేటర్ శివకుమార్, ఆర్టిస్ట్ కనకం రాజు, పీఏసీఎస్ డైరెక్టర్ నేదునూరి కుమారస్వామి, నాయకులు పిట్టల కుమారస్వామి, నేదునూరి సాంబయ్య, బలరాం కుమారులు వేద ప్రకాష్, ఇంద్రసేన, దయానందు, భార్య రాజేశ్వరి, కందికొండ చేరాలు, డాక్టర్ సత్యం, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-వరంగల్

ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పెరుకారి శ్రీధర్‌రావు, ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్‌లు కోరారు. హనుమకొండ హంటర్‌రోడ్‌లో త్వరలో ప్రారంభంకాబోతున్న మెడికవర్ హాస్పిటల్‌వారు నిర్వహిస్తున్న మెగా వైద్య శిబిరాన్ని సందర్శించి స్వయంగా వారు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ నెల 30వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తిగల నగర ప్రజలంతా ఉచిత వైద్యశిబిరం సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గిరిజనుల సంక్షేమానికి జాతీయ ఎస్టీ కమిషన్ కృషి

- **జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్‌నాయక్**



నవతెలంగాణ-సుబేదారి

దేశంలోని గిరిజనుల కోసం జాతీయ స్థాయిలో ఎస్టీ కమిషన్ పనిచేస్తుందని కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్‌నాయక్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, వెంకట్ రెడ్డిలతో కలిసి వైద్య, ఆరోగ్య గిరిజన హాస్టల్స్ తదితర అంశాలపై డీఎంహెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ఇతర వైద్యాధికారులతో పాటు వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ క్యాన్సర్ రోగుల కోసం కేంద్ర ప్రభుత్వం పథకాన్ని తీసుకువచ్చిందని, ఈ పథకం ద్వారా క్యాన్సర్ వైద్యానికి రూ. 15 లక్షలు అంద జేస్తుందన్నారు. ఈ పథకం గురించి ప్రచారం కల్పిస్తే అవసరార్థులకు ఎంత గానో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యంపట్ల జిల్లా అధికారులు, వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎంజీఎం ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని, వైద్యం కోసం వచ్చే వారికి భరోసా కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనివ్వాలని పేర్కొన్నారు.

గిరిజన హాస్టళ్లలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలన్నారు. విద్యార్థుల కోసం అవసరమైతే సీట్లు, రూమ్‌ల సంఖ్యను పెంచేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా గిరిజన బంజారా భవన్‌లో సౌకర్యాలను మెరుగుపరిచేవిధంగా ప్రణాళికను తయారు చేసి పనులను త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో విద్య, వైద్య, గిరిజన హాస్టల్స్, ఆసుపత్రులు, తదితర అంశాల గురించి అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్, కెఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్‌దాస్, ప్రభుత్వ ఛాతి ఆసుపత్రి ఇంచార్జి డాక్టర్ రవి, పరకాల ఆసుపత్రి డాక్టర్ గౌతమ్ చౌహాన్, డీటీడీవో ప్రేమకళ, ఆర్సీవో డీఎస్ వెంకన్న, ఆర్అండ్‌బీ డీఈ రాజు, హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ కార్యాలయంలో ఎస్టీ కేసులపై సమీక్ష

హసన్‌పర్తి : వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ శనివారం ఎస్టీ కేసులపై సమీక్ష జరిపారు. శనివారం ఉదయం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంకు చేరుకున్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌కు పరిపాలన విభాగం అదనపు డీసీపీ రవి ముందుగా కమిషన్ సభ్యులకు పుష్పాగుచ్చాలను అందజేసి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం కమిషన్ సభ్యుడు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెండింగ్‌లో వున్న ఎస్టీ కేసుల వివరాలతో పాటు, బాధితులకు అందజేయాల్సిన నష్టపరిహారంకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు సత్వరమే నష్టపరిహారాన్ని అందజేసే విధంగా అధికారులు చొరవ చూపాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ అదనపు డీసీపీకి సూచించారు.

యూజీసీఎన్ఈటీ పరీక్షలను రద్దు చేయడం సిగ్గుచేటు

- **ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్**



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

యూజీసీఎన్ఈటీ పరీక్షలను రద్దు చేయడం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐజిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. బాలసముద్రం చౌరస్తా వద్ద విద్యార్థులతో కలిసి ఎన్టీఏను రద్దు చేయాలని శనివారం ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శి స్టాలిన్, మంద శ్రీకాంత్ మాట్లాడుతూ కనీసం నీట్ పరీక్షా ఫలితాలు విడుదలై 20 రోజులు కాకముందే పెద్దఎత్తున కుంభకోణం జరిగినట్టు బయటపడిందని అదే తరహాలో యుజిసి నెట్ ఎగ్జామ్‌లో కూడా ఇలాంటి అవకతవకలు జరిగాయని ముందుగానే ఏంటి నెట్ పరీక్ష రద్దు చేసిందన్నారు. దీంతో పాటుగా సిఎస్ఐఆర్ ఎగ్జామ్ కూడా పోస్ట్ ఫోన్ చేస్తూ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. కేంద్రం నిర్వహించే పరీక్షల్లో అవకతవకలు, కుంభకో ణాలు బయటపడడం మోడీ ప్రభుత్వానికే సాధ్యమని ఎద్దేవా చేశారు. ఏ పరీక్షను సక్రమంగా నిర్వహించ లేనటువంటి ఎన్టీఏను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

అలాగే నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా పోటీ పరీక్షలను నిర్వహించాలని, మెడికల్ అడ్మిషన్ల నియామకం రాష్ట్ర ప్రభుత్వాలకే కేటాయించాలని, విద్యారంగంలో మునుపెన్నడూ లేనంత అవకతవకలు కుంభకోణాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చరణ్ అర్జున్‌రామ్, నందిని కళ్యాన్, రమ్య ప్రవళిక అనూష, సందీప్‌చరణ్, రాజకుమార్, నితిన్, వైష్ణవి తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డుపై సంతతో ఇబ్బందులు - పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండల కేంద్రంలో ప్రతి శనివారం నిర్వహించే అంగడి (తైబజార్) మెయిన్ రోడ్డుపై నిర్వహిస్తుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణ ప్రాంగణం వెనుక భాగంలో ఖాళీస్థలంలో తైబజార్ నిర్వహిస్తుండగా శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి బురదమయం కావడం, తై బజార్ టెండర్ చేజిక్కించుకున్న గుత్తేదారు సరియైన ఏర్పాట్లు చేయకపోవడంతో కూరగాయల విక్రయ దారులు రోడ్డుపై కూర్చొని అమ్మకాలు చేపట్టారు. ప్రయాణ ప్రాంగణం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు పెట్టడమే కాకుండా, అంబేద్కర్ సెంటర్లో నడిరోడ్డుపై విక్రయాలు చేపడుతున్నారు. ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు అంగడి నిర్వహిస్తుండగా శాయంపేట గ్రామస్తులతోపాటు మాందారిపేట, కొత్తగట్టు సింగారం, మైలారం, జోగంపల్లి, గోవిందాపూర్, పత్తిపాక గ్రామ ప్రజలు అంగట్లో కూరగాయలు, పండ్లు కొనుగోలు చేస్తుంటారు. తై బజార్ కేవలం 4 గంటలు మాత్రమే నడుస్తుండడంతో పెద్దసంఖ్యలో ప్రజలు కూరగాయలు కొనుగోలు చేయడానికి వస్తుండడంతో ఆ ప్రాంతం రద్దీగా మారుతుంది.

భారీ వాహనాలు వచ్చినప్పుడు మరింత ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది. గతంలో తైబజార్ నిర్వహించే సమయంలో లారీ కింద పడి ఒక వ్యక్తి దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. అయినప్పటికీ గ్రామపంచాయతీ సిబ్బంది చోద్యం చూస్తున్నారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. లక్షకు పైగా ఆదాయం కలిగిన తైబజారును రోడ్డు ఎక్కకుండా ప్రయాణ ప్రాంగణం వెనుక ఖాళీ స్థలంలోనే నిర్వహించేలా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అత్యాధునిక ప్రమాణాలతో ఇండియన్ హై స్కూల్







నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని పెంబర్తి శివారులో నూతనంగా అత్యాధునిక ప్రమాణాలతో ఇండియన్ హై స్కూల్ నెలకొల్పబడిందని పాఠశాల డైరెక్టర్ రమేష్ తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా పాఠశాల యాజమాన్యం ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. కార్పోరేట్ స్థాయిలో మేటిగా విద్యా సంస్థను నిలిపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. స్థాపించిన అనతికాలంలోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యను అందించే దిశగా నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన ఉంటుందని పాఠశాల డైరెక్టర్ రమేష్ తెలిపారు.

పాఠశాల గురించి

'ఇండియన్ హై స్కూల్' అనేది పాఠశాల విద్య యుగంలో ఒక విశిష్టమైన అద్భుతమైన స్థాపన. ట్రై-సిటీస్‌లో గణనీయమైన మెరుపుతో కూడిన క్యాంపస్. ముందుగా అవసరమైన విద్యావేత్తలు, సహ-పాఠ్యాంశాలను అందించడం.

- **పోటీ ప్రపంచంలోనే తలమానికం**
- **కార్పోరేట్ స్థాయిలో మేటి**
- **నైతిక విలువలతో కూడిన మెరుగైన విద్య**
- **సాంప్రదాయమైన విద్యా విధానం**

పాఠశాల పునరుద్ధరించబడిన సంస్థలో నైతిక విలువలను మాత్రమే కాకుండా ప్రధాన విలువలను కూడా నిర్మించే గట్టి కమ్యూనిటీని ప్రోత్సహిస్తాము. 'ఐహెచ్ఎస్' అనేది భిన్నత్వంలో ఏకత్వాన్ని పెంపొందించే అన్ని కోణాల్లో మంచి పనుల బెంచ్ మార్క్.

మిషన్...

భారతీయుల కోసం సురక్షితమైన, సానుకూలమైన, అనుకరించే అభ్యాస పర్యావరణం పట్ల అభిరుచిని కలిగించడానికి, ఖచ్చితంగా ఆలోచించడానికి, చర్య తీసుకునేలా వారిని శక్తివంతం చేయడానికి.

అహింస, సమానత్వం, ఐక్యత భాగస్వామ్య విలువల వాతావరణంలో ఉన్నత క్రమమైన ఆలోచనా నైపుణ్యాలు, శాంతి నిర్మాణ నైపుణ్యాలు, నాయకత్వ సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి విద్యార్థులకు ప్రధాన జ్ఞాన పాఠ్యాంశాలు, పాఠ్యాంశాల కలయికను ఉపయోగించడం ద్వారా సహాయం చేయడం.

విజన్‌జి

"న్యూ ఏజ్ ఎడ్యుకేషన్"ను హై-స్పిరిటెడ్ లెర్నింగ్ ఎన్విరాన్‌మెంట్ ద్వారా అందించడానికి, ఇది ప్రతి "భారతీయుని"లో శ్రేష్ఠత, విశ్వాసం, ఆత్మగౌరవాన్ని పెంపొందించే విస్తృత అవకాశాలను ప్రోత్సహిస్తుంది. అదే సమయంలో ఆనందాన్ని వెదజల్లుతుంది. విచిత్రమైన భావజాలాలు, దేశం, పర్యావరణంతో అనుసంధానించబడి ఉంటాయి.

మధ్యాహ్న భోజన కార్మికుల బకాయిలు చెల్లించాలి

- **సీఐటీయూ జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ ఎన్.రజిత**



నవతెలంగాణ-నయీంనగర్

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం, గుడ్లబిల్లులు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా శ్రామిక మహిళ కన్వీనర్ ఎన్.రజిత డిమాండ్ చేశారు. శనివారం డిఇఓ ఎండి.అబ్దుల్‌హైకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే మధ్యాహ్నం భోజన కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం, విద్యార్థులకు ఇచ్చే మెనూచార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురుపెట్టుబడి పెట్టి వంటచేసి పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో కార్మికులు అప్పుల పాలవుతున్నారని తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైన గ్యాస్‌ను సబ్సిడీకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనం అమలు చేయాలని అన్నారు. గుర్తింపు కార్డులను ఇవ్వాలని కోరారు. మధ్యాహ్నం కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కారం చెప్పకపోతే ఈ నెల 24వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈనెల 24న చేపట్టిన ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా శ్రామిక మహిళ ప్రతినిధులు పర్వీన్, జి.పద్మ, ఎన్.సంధ్య, సిహెచ్ ప్రేమలత పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-హసన్‌పర్తి

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్‌కుమార్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తిలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీపై సంబురాలు జరుపుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకంచేసి స్వీట్లు పంచి, టపాసులు పేల్చి హర్షం వ్యక్తం చేశారు. ఆగస్టు 15వ తేదీలోగా రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర క్యాబినేట్ సమావేశంలో ఒకే దఫా రూ.2 లక్షల రుణమాఫీ చేసేలా తీర్మాణం చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆరెల్లి వెంకటస్వామి, వింజమూరి వెంకటేశ్వర్లు, పెద్దమ్మ నర్సింహరాములు, జన్నురవీందర్, ఎన్‌టీఆర్ మొగిళి, పుల్ల రవీందర్, బల్సుకూరి శ్రీనివాస్, శీలం రమేష్, మేకల ఆనంద్, బోడ కిషోర్, శీలం పెద్దిరాజు, పర్స సతీష్, దూడల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్రాలకు అప్పగించాలి



నవతెలంగాణ-ఐనవోలు

నీట్ పరీక్ష లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను శిక్షించాలని సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేస్తూ కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నీట్ పరీక్ష లీకేజీ పై తక్షణమే నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించి నిందితుల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. నీట్ పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని ఆయన అన్నారు. దేశ భవిష్యత్తుతో మోడీ చెలగాటమాడడం సరికాదన్నారు. బీజేపీ అధికారంలో ఉన్నటువంటి రాష్ట్రాల్లోనే ఎందుకు పేపర్ లీకేజీలు అవుతున్నాయని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా పరీక్ష కన్నా ముందే పేపర్ల లీకేజ్ అవుతుంటే ఆట బొమ్మలాడుతున్నట్లుగా వ్యవహరించే తీరుసరైన పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు. దేశంలో మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసి మాయల మాటలు చెప్పుతూ పూటగడపాలని చూస్తా ఉండడం సరికాదన్నారు. ఇప్పటికైనా నీట్ పరీక్షను రద్దుచేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. పరీక్ష నిర్వహణ రాష్ట్రాలకు అప్పగించాలని లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

సామాజిక అంశాలపై పోలీసుల కళాజాత



నవతెలంగాణ-దామెర

దామెర పోలీస్‌స్టేషన్ పరిధిలోని కోగీలవాయిలో వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందంచే సామాజిక అంశాలపై ప్రదర్శనలు ఇచ్చారు. చదువు, రోడ్డు ప్రమాదాలపై, డయల్ 100, గుట్కా, గంజాయి డ్రగ్స్ వల్ల యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని తదితర సామాజిక అంశాలతో పాటు సైబర్ క్రైమ్ నాటిక ప్రదర్శన ద్వారా 1930 సైబర్ టోల్ ఫ్రీ నెంబర్‌పై అవగాహన కలగజేస్తూ నాటక ప్రదర్శనలు పాటల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో దామెర ఎస్సై కొంక అశోక్, సిబ్బంది, కళాబృందం ఇంచార్జ శ్రీమతి నాగమణి, సభ్యులు హెడ్ కానిస్టేబుల్స్ విలియం, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ రత్నయ్య, హోంగార్డ్స్ శ్రీనివాస్, నారాయణ, విక్రమ్‌రాజ్ చిరంజీవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే విద్యార్థులకు క్రమశిక్షణ తో కూడిన నాణ్యమైన విద్య అందజేస్తున్నామని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.శ్రీధర్ అన్నారు. శాయంపేట ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు చేరాలని కోరుతూ ఫ్లెక్సీలతో ర్యాలీ నిర్వహించి తైబజార్లో కళాశాలలో కల్పిస్తున్న మౌలిక వసతులపై ముద్రించిన కరపత్రాలను తల్లిదం డ్రులకు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో హిమబిందు, శైలేందర్, సునీల్ కుమార్, వేణు, కల్పన, కొమ్ముల శివ పాల్గొన్నారు.

రెండవ తిరుమలగా విరాజిల్లుతున్న "చిల్పూర్ గుట్ట"

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ పరిధిలో చిల్పూర్ మండలంలో ఇందులో రెండో తిరుమలగా శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానము విరాజిల్లుతుంది. ప్రతీ శనివారం జరిగే వారకళ్యాణం వేదపండితుల మధ్య, వేద మంత్రోచ్ఛరణలతో కన్నుల పండుగగా నిర్వహించారు.. ఆలయ పూర్వ ముఖ్య అర్చకులు కీ.శే. శ్రీమాన్ కుమారాచార్యుల జ్ఞాపకార్థం . సౌమిత్రి శ్రీ రంగాచార్యులు, జానకి దేవి, శ్రీలత, ఆముక్తమాల్యదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఈఓ లక్ష్మి ప్రసన్న, స్టేషన్ ఘనపూర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ బక్కి అర్జున్ దంపతులు, కుటుంబ సభ్యులు, ముఖ్య అర్చకులు బి. రవీందర్ శర్మ అర్చకులు సౌమిత్రిశ్రీరంగాచార్యులు, క్రిష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

డీసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జనగామ జిల్లాకు బదిలీపై వచ్చిన నూతన డిసిపి రాజమహేంద్ర నాయక్ శనివారం పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. డిసిపిని కలిసిన వారిలో చిగురు విజయకుమార్, జాయ మల్లేష్, మేకల మల్లేశం, మంగ లక్ష్మణ్, బొడ్డు భాస్కర్, గుర్రం వెంకటేష్, గుర్రం శ్యామ్, ఇల్లెందుల అఖిల్ తదితరులు ఉన్నారు.



బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేది.. ఎన్నాళ్ళకు..?

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

గూడూరు నుండి ధర్మాపురం వరకు గల 20 కిలోమీటర్ల ప్రధాన రహదారిపై తిరుమలగిరి స్టేజ్ వద్ద గత సంవత్సరం జూన్ నెలలో బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించారు. దాదాపు రూ.70 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధుల నుండి బ్రిడ్జి నిర్మాణం కొరకు నిధులు మంజూరి చేశారు. బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టిన కాంట్రాక్టర్ నిర్మాణం పూర్తి చేయాలని ఎన్నిసార్లు చెప్పినను పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు, ప్రయాణికులు అంటున్నారు. గత సంవత్సరము సాధారణ అసెంబ్లీ ఎన్నికల ముందు పనులు నిలిపి వేసిన కాంట్రాక్టర్ ఇంత వరకు పనులు మొదలు పెట్టకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రజలు విమర్శిస్తున్నారు. జూన్ నెల మొదటి వారంలో ఎన్నికల కోడ్ ముగిసినను అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే ఎన్నడూ అని జనం వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈబ్రిడ్జి నిర్మాణం కొరకు శ్రద్ధ వహించి వెంటనే పనులు పూర్తయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చినటువంటి కోటి రూపాయలతో గ్రామంలో జరిగినటువంటి అభివృద్ధి పనులను శనివారం జనగామ జిల్లా ఎంపీపీ ల ఫోరం అధ్యక్షురాలు , లింగాల ఘనపురం ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏతు శ్రీనివాస్ , పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ డివిజనల్ అధికారి డీఎస్ వెంకన్న సూచించారు. శనివారం డివిజన్ కేంద్రంలోని ఉన్నత శ్రీజి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ నిర్వహించారు. వైద్యుల హాజరు, ఇతర రికార్డుల్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్యాన్ని అందించాలన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లావైద్య, ఆరోగ్య శాఖ ఉప అధికారి డా. సుధీర్, సూపరింటెండెంట్, డా. సంధ్య, డా. జనార్దన్, డా. శంకర్, డా. సుమన్, రవి, ప్రశాంత్, సిహెచ్ఓ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-బచ్చన్నపేట



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారంగా రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ క్యాబినెట్లో నిర్ణయం తీసుకోవడం జరిగిందని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి బచ్చన్నపేటలో పాలాభిషేకం చేయడం జరిగిందని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో 40 లక్షలకు పైగా రైతులకు రుణమాఫీ చేసేందుకు ఇందిరమ్మ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకోవడంతో రైతుల్లో సైతం ఆనందాన్నాలు కురు స్తున్నాయన్నారు. వీరి వెంట కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పిన్నింటి నారాయణరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ జంగిటి నరేష్, మండల ఉపాధ్యక్షులు గార్లపాటి మైపాల్ రెడ్డి, ఎంపీటీసీ పుష్ప బాలకిషన్ గౌడ్, కాంగ్రెస్ కిసాన్ జనగామ మండల్ రాజిరెడ్డి మాజీ ఎంపీపీ వైస్ ఎంపీపీ మసాపేట రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గిర్రెల రమేష్, ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షులు చెరుకూరి శ్రీనివాస్ మాజీ మండలాధ్యక్షుడు వంచ వెంకట్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ పందిపెల్లి నర్సిరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వడ్డేపల్లి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు మంత్రి బలమల్లయ్య, దేవరకొండ రమేష్, బంగారం క్రాంతి ,అవధూత శీను, టౌన్ ఉపాధ్యక్షుడు గంధమల్ల కృష్ణయ్య, చిమ్మల సుధాకర్ రెడ్డి, మాజీ కోమురవెల్లి డైరెక్టర్ మోహన్ రెడ్డి, మల్లాల శ్రీను, కొన్నె గ్రామ శాఖ అధ్యక్షుడు గుత్తి సిద్ధిరాములు, గుర్రం బాలరాజు, జంగిటి సిద్దులు, గంగరబోయిన మహేందర్, పోచంపల్లి శ్రీను, తమలశంతిల వెంకట్ రెడ్డి, జిల్లా సందీప్, టౌన్ ప్రధాన కార్యదర్శి కర్ర నరేష్, నక్కవానిగూడెం ఉప సర్పంచ్ కొయ్యడా శ్రీనివాస్ ,యూత్ మండల నాయకులు కందెం కరుణాకర్, అఖిల్ వాల, అభివర్థ మోహన్ గౌడ్, శ్రీకాంత్ కార్యకర్తలు అభిమానులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాత్రికేయునికి బొజ్జపల్లి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు నారబోయిన గోపాల్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ వరంగల్ లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ శనివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకుని, ధైర్యంగా ఉండాలని అన్నారు. ఎలాంటి అవసరమున్నా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం: ఎమ్మెల్యే కడియం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన కొయ్యడ రవిని అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని జిల్లా నాయకులు మాజీ జడ్పీటీసీ మారుజోడు రాంబాబు ఎమ్మెల్యే కడియం దృష్టికి తీసుకెళ్లగా, తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే శనివారం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 2లక్షల 50వేల విలువైన ఎల్ఓసిని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు ఆపన్న హస్తంగా నిలిచి ప్రాణాల్ని కాపాడుతుందని అన్నారు. పేదల పక్షపాతి కాంగ్రెస్ పార్టీయని, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేది కాంగ్రెస్ పార్టీయని అన్నారు. ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యేటువంటి ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం, సీఎం సహాయనిధితో మెరుగైన వైద్య సాయం అందుతుందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధితో నిరుపేదలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ప్రాణాలు కాపాడుకుంటున్నారని తెలిపారు. నిరుపేదల ఆరోగ్య విషయంలో సీఎం రేవంత్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ జిల్లా నాయకులు, మాజీ జడ్పీటీసీ మారుజోడు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

నేడు పాలకుర్తి తొర్రూరు బ్లాక్‌లకు ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి రాక

సమస్యల పరిష్కారానికి సమావేశాలు

నవతెలంగాణ-పాలకుర్తి



నేడు పాలకుర్తి తొర్రూరు బ్లాక్‌లకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు ప్రజలకు అందుబాటులో ఉంటారని పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత హమ్యా నాయక్‌లు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ప్రజా పాలన సమస్యలతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమస్యలను తెలుసుకునేందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నేడు (ఆదివారం) నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పాలకుర్తిలో, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తొర్రూరులో ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటు ప్రజా పాలన సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజల నుండి వివరాలు తెలుసుకొని సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు తొర్రూరులో, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమస్యలను తెలుసుకుంటారని తెలిపారు. పాలకుర్తిలో నిర్వహించే సమావేశానికి పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తొర్రూరులో నిర్వహించే సమావేశానికి తొర్రూరు, పెద్ద వంగర, రాయపర్తి మండలాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాంగ్రెస్ తోనే ప్రజా సంక్షేమం.. బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి కృషి..

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం విశేష కృషి చేస్తుందని, ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే పేదల సంక్షేమం జరుగుతుందని పీసీసీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బకిడి ఇందిర, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదెపాక రామచంద్రం తదితరులు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించిన మానిఫెస్టో లో పేర్కొన్న మేరకు క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేసి 47 వేల మంది రైతులకు రూ.31 వేల కోట్ల రుణమాఫీ చేస్తూ తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేసి తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ పీసీసీస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, చిటకోడూరు పీఏసీఎస్ డైరెక్టర్ మల్లారెడ్డి, పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి సంకటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు డాక్టర్ రాజమౌళి, ఉడుత రవి, పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కామని జయ, మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్, నాయకులు చింతం రవి గౌడ్, మల్లాడం రాజు గౌడ్, కమాని శ్రీనివాస్, మార్గాల ప్రభాకర్, పలువురు మహిళా నాయకులు, మైనార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్/జనగామ

విద్యార్థులు చదువు పట్ల ఇష్టత పెంచుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం కలెక్టర్ రఘునాథపల్లి మండలం ఖిలా షాపూర్ లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ పాఠశాలను అధికారులతో కలిసి సందర్శించారు. కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. భోజన, వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి అన్ని వసతులతో కూడిన విద్యను అందించేందుకు నిధులను కేటాయించడం జరుగుతున్నదని, కేజీబీవీ విద్యాలయాలలో అత్యుత్తమమైన ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలియజేశారు. విద్యార్థులు విద్య పట్ల ఇష్టత పెంపొందించుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని 100 శాతం ఫలితాలతో పాటు 10/10 జి.పి.ఎ. సాధించాలన్నారు. అనంతరం మండల అధికారుల తో కలిసి పాఠశాల గదులను, విద్యార్థినులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులు నిద్రించే గదికి దోమలు రాకుండా మెష్ ఏర్పాటు చేయాలని, పంచాయతీరాజ్ శాఖ డి.ఇ. ను ఆదేశించారు. కలెక్టర్ వెంట నోడల్ ఆఫీసర్ రఘునందన్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, పంచాయతీరాజ్ శాఖ డి.ఈ. శ్రీనివాస్ కేజీబీవీ ఇన్చార్జి అధికారిణి ప్రభ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'రేపటి వెలుగులు, నవ్వనాలీల పుస్తకాల ఆవిష్కరణ సభ

నవతెలంగాణ-జనగామ

కవులు కళాకారుల ఐక్యవేదిక, శ్రీశ్రీ కళావేదిక జనగామ జిల్లా కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో లగిశెట్టి ప్రభాకర్ రచించిన "రేపటి వెలుగులు" "నవ్వ నాలీలు" ఈ రెండు పుస్తకాలు నేడు (ఆదివారం) జనగామలో జరుగే ఆవిష్కరణ పోస్టర్‌ను శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక కన్వీనర్ కృష్ణ మాట్లాడుతూ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఉదయం10 గంటలకు జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఐక్యవేదిక కన్వీనర్ జి.కృష్ణ అధ్యక్షతన జరుగుతుందని , ప్రముఖ కవులు తగుళ్ల గోపాల్, సుజాత,దాసోజు లలిత, కోడం కుమారస్వామి, పెట్లోజు సోమేశ్వరాచారి, ఆయిలా సోమనర్సింహాచారి, పొనుగంటి రామమూర్తి, చిలువేరు సాయికిరణ్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి కవులు కళాకారులు అభిమానులు పాల్గొనాలని కోరారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో రచయిత లగిశెట్టి ప్రభాకర్, జి.కృష్ణ,పెట్లోజు సోమేశ్వరాచారి, పొట్టబత్తిని భాస్కర్,డాక్టర్ వేముల సదానందం, చిలువేరు సాయికిరణ్,గజ్జం మనోజ్ కుమార్ గౌడ్ , లగిశెట్టి కృష్ణ, గద్దాస్ మురళి, పరకాల శ్రీనివాస్ , ఎర్ర సురేష్ శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ కళాశాలలో ప్రవేశాలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఉన్న ఖాళీలను నింపడానికి ఈనెల 24 సోమవారం రోజున వచ్చిన విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్స్ ఇవ్వనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలో ఆరవ, ఏడవ తరగతి, అలాగే కళాశాలలో ఎంపీసీ, బైపీసీ లలో ఉన్నటువంటి ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలి: డీసిపి

నవతెలంగాణ-పాలకుర్తి



నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ ప్రజలకు సూచించారు. శనివారం పాలకుర్తి పోలీస్ స్టేషన్ను సందర్శించి తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం పాలకుర్తి పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలతో పాటు రాజీవ్ చౌరస్తాను వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో పోలీసులు కృషి చేస్తున్నారని, పోలీసులకు ప్రజలు సహకరించాలని, ప్రజల సహకారంతో నేర రహిత జిల్లాగా మారుస్తామని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. కాలయాపన చేయరాదని, సమస్యలను పరిష్కరిస్తేనే బాధితులకు న్యాయం చేసేందుకు దోహదపడుతుందన్నారు. కొత్త వ్యక్తులు గ్రామాల్లో పర్యటిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు. పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో ట్రాఫిక్ నిబంధనల గురించి పోలీసులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా అమలు చేయాలని ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ను ఉపయోగించాలని సూచించారు. పోలీస్ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎస్సైలు మోదం సాయి ప్రసన్న కుమార్, ఎం లింగారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల ఏర్పాటు చేయాలి

జాతీయ ఎస్టీ కమిషన్ కు వినతి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులకు హనుమకొండ గిరిజన కార్యాలయంలో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశామని భారత రాష్ట్ర సమితి అనుబంధ విద్యార్థి విభాగం బీఆర్ఎస్వీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి లకావత్ చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా నియోజక వర్గ కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని శివునిపల్లిలో అప్పటి ప్రభుత్వం గిరిజన విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం స్పెషల్ హాస్టల్ పేరిట ఏప్రిల్27, 2005న సుమారు రూ.25 లక్షలతో మంజూరు చేసినప్పటికీ, భవన పూర్తికి, నిధులు సరిపోకపోవడంతో, నిర్మాణం పూర్తి చేయకుండానే కాంట్రాక్టర్ అర్ధాంతరంగా నిలిపారని అన్నారు. నియోజకవర్గంలోని గిరిజన తండాల, గిరిజన విద్యార్థుల ఉన్నత చదువులకు, గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల లేకపోవడంతో గిరిజన విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గిరిజన తండాలలో పదవ తరగతి వరకు పాఠశాలలు లేక మండల కేంద్రానికి పోవాల్సి వస్తోందని, తండాల నుండి మండల కేంద్రానికి చదువుకోడానికి రవాణా సౌకర్యాలు లేక గిరిజన విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేస్తున్నారని వాపోయారు. గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల ఏర్పాటుతో, గిరిజన విద్యార్థులకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్ నాయక్, గిరిజన రిజర్వేషన్ పోరాట సమితి ఉపాధ్యక్షులు బానోత్ భాస్కర్ నాయక్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి మాళోతు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏ అశోక్ మృతి పట్ల సంతాపం



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

మండలంలోని చాగల్లు గ్రామానికి చెందిన వీఆర్ఏ బూర్ల అశోక్ (28) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం 20 రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురైన అశోక్, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మతి చెందారు. కాగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు, జిల్లా ముద్దూర కాపు సంఘం అధ్యక్షులు పోగుల సారంగపాణి, నాయకులతో కలిసి శనివారం మతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆర్థికసాయం అందించారు. ఆయనతో పాటుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదిరెడ్డి రాఘవ రెడ్డి, చేపూరి ప్రభాకర్, మండల యూత్ అధ్యక్షులు బలపాక శ్రీనివాస్, చేపూరి రాజశేఖర్, బొక్కుల మహేష్, పొన్న రాజేష్, గిరిజన కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారుల సంతాపం

చాగల్లు వీఆర్ఏ బూర్ల అశోక్ మతి పట్ల రెవెన్యూ అధికారులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం తహశీల్దార్ వెంకటేశ్వర్లు, నాయబ్ తహశీల్దార్ విజయ్ కుమార్, ఆర్ఐ రాజేందర్, అర్జున్, తోటి వీఆర్ఏలు, సిబ్బందితో కలిసి అశోక్ మతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

నీట్ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-జనగామ



నీట్ పరీక్షలో అవకతవకలకు పాల్పడిన నిందితులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్, ఉపాధ్యక్షులు దాసగాని సుమ డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ టౌన్: జూన్ 5వ తారీఖున విడుదలైన నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయని పేపర్ లీకేజీ తో పూర్తిస్థాయిలో విద్యార్థులకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో అతి ప్రాముఖ్యమైన నీట్ పరీక్షల పైన కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూడడమంటే విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడం అని విమర్శించారు.పరీక్షలు నిర్వహించటేని ఎన్ టి ఎ సంస్థను తక్షణమే రద్దు చేయాలని, ఆ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకొని మళ్లీ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎ ఎన్ టి ఎ సంస్థను రద్దుచేసే ప్రభుత్వమే ఈ పరీక్షలను మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు విగ్నేష్, లవ్ కుమార్, ఆర్య తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో గురుకుంట భిక్షపతి భార్య ఎల్లమ్మ అనారోగ్యంతో పరమపదించగా తెలిసి మాజీ సర్పంచ్ భవాని శేఖర్ రెడ్డి వారి కుటుంబాన్ని శనివారం ఓదార్చారు.. వారిది నిరుపేద కుటుంబం కావడంతో ఎల్లమ్మ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5000 వేలను అందజేశారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి తీరని లోటని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు..ఈ కార్యక్రమంలో కుంట పెద్దమహేష్, బంగారు మల్లయ్య, గుడ్ల ఆనందం, కోలేటి గొల్లపల్లి బాబు, మంగోలు భిక్షపతి, వెల్దండ రవి, ముచ్చనపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
మహబూబాబాద్
ఆదివారం | జూన్ 23, 2024 | www.navatelangana.com

నీట్ పరీక్షా పత్రాలు లీకేజీ పై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడినా పట్టించుకోని కేంద్రంఓవైపు గ్రేస్ మార్కుల గందరగోళం.. మరోవైపు పేపర్ లీకేజీల వ్యవహారంతో తల్లిదండ్రుల్లో ఆందోళనపరీక్షా పే చర్చ నిర్వహించే ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు.. నీట్ వ్యవహారంపై స్పందించాలి మొత్తం వ్యవహారంలో సమగ్ర విచారణ చేపట్టాలి..వెంటనే బాధ్యులను శిక్షించాలి కష్టపడి చదివిన విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాలికష్టపడి చదివే తమ పిల్లలు డాక్టర్ కావాలని కలలు కన్న తల్లిదండ్రుల ఆశలపై గందరగోళంగా మారిన నీట్ పరీక్షా వ్యవహారం నీళ్లు చల్లిందని అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుడు వాంకుడొత్ తరుణ్ నాయక్ మండిపడ్డారు.ఓవైపు బీహార్ లో 30 లక్షల చొప్పున నీట్ ప్రశ్నాపత్రాలు విక్రయించారని, ఇప్పటికే పదుల సంఖ్యలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలొస్తున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం దారుణమని మండిపడ్డారు. ఆది నుంచి నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్య వైఖరిని అనుసరిస్తోందని విమర్శించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన నీట్ ఎగ్జామ్ పై ఇన్ని ఆరోపణలు, అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ మోడీ సర్కార్ ఇప్పటి వరకు స్పందించకపోవడం దారుణమని మండిపడ్డారు.

అన్ని రకాల పంట రుణాలను మాఫీ చేయాలి

నవతెలంగాణ-గార్ల

రైతులు తీసుకున్న అన్ని రకాల పంట రుణాలను తక్షణమే మాఫి చేసి,కొత్త రుణాలను అందించాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. స్దానిక ఎన్ డి కార్యాలయంలో ఎస్.మనోహర్ అధ్యక్షతన శనివారం జరిగిన అఖిల భారత రైతు కూలీ సంఘం మండల సదస్సులో సక్రు మాట్లాడారు.రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువులు సబ్సిడీ పై అందించాలని డిమాండ్ చేశారు. అధికారంలో వస్తే ప్రజల కు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నేరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని గ్రామాలలో కొన్ని చోట్ల ఇప్పటికే వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని వైద్యాధికారులు ముందుగానే గ్రామాలలో పారిశుధ్యం పనులు చేపట్టి,అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. ఈ సదస్సులో ఏ ఐ కె ఎమ్ ఎస్ మండల కార్యదర్శి యం వీరభద్రం, యం.మానియా,మంగయ్య, భద్రాజి, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పని చేయాలి



సమీక్ష సమావేశంలో మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల అమలులో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఐ.డి.ఓ.సి లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల సమీక్షా సమావేశానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన ముఖ్య అతిదిగా రాష్ట్ర మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ శాసనసభ సభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మునిసిపల్ చైర్ పర్సన్ డాక్టర్ పాల్వాయి రాం మెహన్ రెడ్డి లతో కలిసి సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ద్వారా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజల సమస్యలను పరిష్కరించేలా సమీక్షలు నిర్వహించి, టార్గెట్ లను నిర్దేశించుకొని పనిచేయాలని, ప్రభుత్వ పథకాలు న్యాయంగా లబ్ధిదారులకు అందేలా, స్మార్ట్ గా ఆలోచించి టెక్నీకల్ గా పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ఉత్తమ విద్యను అందించే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రతీ పాఠశాలలో మత్తు పదార్థాల పై అవగాహన తరగతులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఐ.టి.డి.ఏ పరిధిలోని మండలం కేంద్రాలలో గురుకులాలు, ఏకలవ్య పాఠశాలలో ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలలో చుట్టు పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలని, రోజు వారీగా హాస్టళ్లను తనిఖీ చేయాలని , అదేవిధంగా ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటించి విద్యాబోధన, నాణ్యమైన భోజనం అందించాలని, సరకుల అక్రమ రవాణా జరుగకుండా కఠినంగా వ్యవహరించి అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నకిలీ విత్తనాలపై దృష్టి సారించి జిల్లాలోని టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని, ఎరువుల, విత్తనాల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా సాంక్షన్ అయి ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని, ఎక్కువగా పెండింగ్ ఉన్న పనులలో కాంట్రాక్టర్లకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. కల్వర్టు నిర్మాణ పనులకు ఆటంకం కలుగకుండా ఫారెస్టు డిపార్ట్మెంట్ సమన్వయం తో పనుల పూర్తికి సహకరించాలని అన్నారు. సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ పాఠశాలల్లో పరిశుభ్ర వాతావరణం, నాణ్యమైన ఆహారం పిల్లలకు అందించాలని, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సెగ్రిగేషన్ షెడ్లు, పల్లె ప్రకతి వనాలు, నర్సరీల ద్వారా మొక్కలు అందుబాటులో ఉంచుకొని, గ్రామానికి చివరలో పండ్ల మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళ ఆర్థికాభివృద్ధి కోసం మహిళా సంఘాలకు ప్రభుత్వం ద్వారా ఆమోదించిన యూనిట్లకు బెనిఫిషరీస్ గుర్తింపు త్వరగా జరగాలని అన్నారు. జిల్లాలో మహిళా క్యా%శీ%టీన్ లను ప్రారంభించడానికి అనువైన స్థలాలను గుర్తించాలని అన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పడేందుకు వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అధికారులు అందించాలన్నారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, నిరంతరం గస్తీ నిర్వహించాలని, గంజాయి కేంద్రాలను గుర్తించాలని అన్నారు. చిన్న పిల్లలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ తయారు చేసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని పోలీసు అధికారులకు సూచించారు. ఎం.పి పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, గవర్నమెంట్ దవాఖాన కు వచ్చే రోగులతో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, డాక్టర్లు పేషేంట్లకు జబ్బులకు తగ్గట్టుగా మందులుగాని, ట్రీట్మెంట్ గాని ఇవ్వాలని మోతాదుకు మించి డోసు ఇవ్వకూడదని అన్నారు. అధికారులు స్కానింగ్ సెంటర్ల పై నిఘా పెట్టాలని, తనిఖీలు నిర్వహించాలని, మేల్, ఫీమేల్ నిష్పత్తి పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ మాట్లాడుతూ జిల్లాలోని పలు మండలాలో ట్రాన్స్కో అధికారులు వ్రేలాడే కరెంటు తీగలను సరిచేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ప్రమాదవశాత్తు జరిగే మరణాలను నివారించాలని, నిరంతర నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు ఏమేమి పంటలు వేస్తే లాభదాయకంగా ఉంటుందో అవగాహన కల్పించాలని, భూ పరీక్షల నమూనాలను సేకరించాలని అన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి స్కీం ఎక్కువ మందికి లబ్దిచేకూరేలా చూడాలని మంత్రిని కోరారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూఅధికారులు సామాజిక భాద్యతో పనిచేయాలని విద్య, వైద్యంపై నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలని అన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి అవసరాలను తీర్చాలన్నారు. రౌడీ షీటర్లపై, భూకబ్జా దారులపై ఉక్కుపాదం మోపాలని, ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లా లో క్రైమ్ రేటును తగ్గించాలని అన్నారు.

మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ గ్రామాల్లో నర్సరీలలో ఉన్నటువంటి పండ్ల మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామ అవసరాలకు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో అవసమైన పనులను చేపట్టాలన్నారు. గ్రామ సభలు నిర్వహించి గ్రామానికి అవసరమైన పనులను ఆమోదించి పనిచేయాలని అన్నారు. జిల్లాలో సికిల్ సెల్ వ్యాధి బారిన పడిన వారిని ప్రత్యేక దృష్టితో తగు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన పరచాలని అన్నారు. గ్రామాల్లో క్యా%శీ%పు లను నిర్వహించి ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. వైద్యులు హాస్టళ్లను తనిఖీ చేసి విద్యార్థులకు ఆరోగ్య పరమైన పలు సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ గ్రామాలలో వర్షాకాల ప్రభావం వలన ప్రజలు జబ్బుల బారిన పడకుండా అధికారులు త్రాగునీరు, పరిశుభ్రతపై ద్రుష్టి సారించాలని మండల వైద్య కేంద్రాలలో ఎప్పటికప్పుడు అవసరమైన మందులు అందుబాటులో ఉండే విధంగా వైద్యాధికారులు చూసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా లోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల చదువుపట్ల ప్రత్యేక దృష్టి సారించామని, ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అన్ని మౌలికమైన,వసతులతో కూడిన విద్యా బోధన, పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, జిల్లాలో పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో ఉత్తమంగా వచ్చాయని, అదే విధంగా పాఠశాలల ప్రారంభానికి ముందే విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ చేయడం జరిగిందని, మహిళల ఆర్థిక అభివద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వర్షాకాలం దష్ట్యా గ్రామాలలో పారిశుద్యం పై ప్రత్యేక దష్టి సారించామని, అంగన్ వాడీ లు, నర్సరీలలో పండ్ల చెట్లను పెంచేలా చర్యలు తీసుకుంటామని, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందని, గ్రామాలలో ప్రత్యేక అధికారులతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ఈ సమావేశంలో డి.ఎఫ్.ఓ బత్తిని విశాల్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, జెడ్పీ ఇంచార్జి సీ.ఈ.ఓ నర్మద, పంచాయతీ రాజ్ ఎస్.ఈ సురేష్ వివిధ శాఖల అధికారులు, మండల అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు.



మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఫంక్షన్ హాల్ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఎంకే కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి మానుకోట జిల్లా మున్నూరు కాపు సంఘం గౌరవ సలహాదారులు ఘనపురపు అంజయ్య రూ.లక్ష విరాళం అందజేశారు. ఇటీవల ఫంక్షన్ హాల్ను సందర్శించిన ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా కాపుల ఐక్యతకు కృషి చేయడమే కాకుండా సంఘ పటిష్టతకు కృషి చేసే దిశగా ఫంక్షన్ హాల్ నిర్మాణం చూసి నిర్మాణ కమిటీని, సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఎంకే కన్వెన్షన్ నిర్మాణం ఆదర్శనీయమన్నారు. అంతే కాకుండా లక్ష రూపాయలను విరాళంగా అందజేస్తామని ఆనాడే మాట ఇచ్చారు.శనివారం జిల్లా కేంద్రంలో ఆయన జన్మదిన సందర్భంగా పూల మాల, శాలువాలతో ఆయనను మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం తరపున ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కార్యదర్శి, మున్నూరు కాపు సంక్షేమ సంఘం కేసముద్రం మండల అధ్యక్షుడు చందా గోపి, ప్రధాన కార్యదర్శి కమటం స్వామి, కోశాధికారి సింగంశెట్టి ఏకాంతం, ప్రధాన సలహాదారులు రావుల మురళి మరియు పిన్ని రాము తదితరులు పాల్గొన్నారు.

విద్యను వ్యాపారం చేస్తున్న ఏకశిల పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వవిద్యా శాఖ అధికారులు నిబందనలను పట్టించుకోని ఏకశిల పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అక్రమంగా పుస్తకాలు అమ్ముతున్న ఏకశిల పాఠశాల పుస్తకాలను అమ్ముతున్న గదిలో శనివారం ధర్నా నిర్వహించారు.. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ... ప్రైవేటు పాఠశాలలో పుస్తకాలు విక్రయించరాదని డీఈవోపత్రిక ప్రకటన ఇచ్చిన ఏమాత్రం లెక్కచేయకుండా పుస్తకాలు అమ్ముతున్నారని అన్నారు..రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మహబూబాబాద్ జిల్లాలో కనీసం విద్యా శాఖ చర్యలు తీసుకోవడం లేదు అని అన్నారు. పాఠశాల యాజమాన్యం పుస్తకాలతో పాట స్టేషనరీ,టైలు,యూనిపాం అమ్ముతున్నా డీఈవో ఏమాత్రం స్పందించడం లేదు అన్నారు..మహబూబాబాద్ జిల్లా విద్యాలో వెనుకబాటు తనానికి ఇలాంటి డీఈవో లే కారణం అని అన్నారు...ఎన్ని సార్లు సమస్యలు చెప్పిన మమూళ్ల మత్తులో విద్యా శాఖ అధికారులు ఉన్నారని మండిపడ్డారు..ఇప్పటికైన అధికారులు స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా డీఈవో మీద నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు..కలెక్టర్ ఈ విషయంలో చొరవ చూపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య ప్రకాశ్,గందసిరి జ్యోతి బసు,బానోత్ సింహాద్రి, రాకేష్,వీరెందర్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 24న మండల స్థాయి స్పోర్ట్స్ పాఠశాల సెలక్షన్స్

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ క్రీడాప్రాదీకార సంస్థ హైద్రాబాద్ వారి ఆదేశానుసరం హైద్రాబాద్ హకీంపేటలోని స్కూల్ యందు 2024 - 2025 సంవత్సారానికి గాను 01-09-2015 నుండి 31-08-2016 మధ్య జన్మించిన బాల బాలికలకు నాలుగవ తరగతియందు ప్రవేశం కొరకు మండల స్థాయిలో ఈ నెల 24 న సోమవారం రోజున తొర్రూర్ మండల స్థాయి ఎంపికలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్రూరు నందు మండల ఇన్చార్జి విద్యాధికారి గుగులోతు రాము ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి అనిల్ శనివారం తెలిపారు. కావున మండల స్థాయిలో ఎంపికైన బాల, బాలికలు మాత్రమే జిల్లా స్థాయిలో జూన్ 29 నాడు మహబుబాబాద్ లోని ఎన్టీఆర్ స్టేడియం నందు జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించ బడతాయని తెలిపారు.

ఐఎఫ్టీయూ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-బయ్యారం

29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఇవీ కార్మికులకు ఉరితాడు లాంటివని, తెలంగాణ రాష్ట్రంలో దీనిని అమలు చేయవద్దని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్ టియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జే.సీతారామయ్య అన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పెంకు ఫ్యాక్టరీ లలో యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ మేరకు 23న(ఆదివారం) మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఐఎఫ్టియు రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణ, ఐఎఫ్టియు జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు జి.అనురాధ, కార్యదర్శి ఎం.శ్రీనివాసు, సహాయ కార్యదర్శి ఎస్.శ్రీధర్, ఎండి.రాసుద్దీన్ తదితరులు ప్రసంగిస్తారని ఆయన తెలియజేశారు. ఈ సదస్సుకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి ఎండి.రాసుద్దీన్, తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఏపూరి వీరభద్రం, నాయకులు రవీందర్, నరసింహారావు, రామారావు, రాంబాబు, లింగయ్య, బజారి, నాగేశ్వరరావు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని చక్ర తండా గ్రామ పంచాయతీకి చెందిన అజ్మేర మల్ల నాయక్ ఇటీవల మృతిచెందగా చిన్ననాటి మిత్రులు 2 రూ.85409 ఆర్థిక సాయం శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీర కుమార్, భూక్య దేవా, వనిత, చందర్, సుందర్, కొట్య మంగీలాల్, , సంపత్, బిక్షపతి, సాంబయ్య, భోజ్య, అనిల్, వీరన్న, అశోక్, సురేష్, ఈశ్వర్, సునీత. మిత్రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడు అశోక్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం అమీనాపురం గ్రామానికి చెందిన తన స్నేహితుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రం శెట్టి అశోక్ తండ్రి ఎర్రంశెట్టి వీరస్వామి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులవగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ , అశోక్ కుటుంబాన్ని పరామార్శించి, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య, గాజుల రవి, వీరేందర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్, కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికుల సమగ్ర వేతన చట్టానికై పోరాడాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



దేశంలో 14 కోట్ల మంది వ్యవసాయ కార్మికులకు సమగ్ర వేతన చట్టం కోసం పోరాటాలు నిర్వహించాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంద)మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్నలి అన్నారు. శనివారంలిఅఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏ ఐ పి కే ఎం ఎస్) మహబూబాబాద్ జిల్లా కార్యవర్గం జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటేశ్వర్లులి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రన్న మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం చేయడం ఎంతో అవసరం ఉందని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న కోట్లాదిమంది వ్యవసాయ కూలీలు పనులు దొరకక పొట్ట చేత పట్టుకొని పట్టణాలకు వలస పోతున్నారని అన్నారు. వలస కార్మికులుగా ఎలాంటి హక్కులు అనుభవించకుండా దుర్భరమైన జీవితాన్ని జీవిస్తూ ఉత్పత్తిలో ముఖ్యమైన పాత్ర నిర్వహిస్తున్నారని అన్నారు. వారికి కనీస వేతనం 600 ఇవ్వాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కేవలం ఆరు నెలలు మాత్రమే ఉపాధి లభిస్తుందని అన్నారు.ఉపాధి హామీ పథకం నిర్వీర్యంతో పని గంటలు పూర్తిగా తగ్గుతున్నాయని అన్నారు. గత పది సంవత్సరాల నుండి కార్పొరేట్ అధిపతులకు 30 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేస్తున్న ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులకు సమగ్ర వేతన చట్టం చేయాలని అన్నారు. 1948లో వచ్చిన ఈ చట్టం నేటి దరలకనగుణంగా సవరించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయల జీవన భతి ఇచ్చే కార్యక్రమం చేపడతామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. అమలుకు విధివిధానాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలన్నారు. వ్యవసాయ కూలీలకు ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి జీవిత బీమాను వర్తింపజేయాలని చంద్రన్న కోరారు. లిసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్నలి మాట్లాడుతూ లిజూన్ 20 నుంచి 30 వరకు కనీస వేతనం అమలు చేయాలని తాసిల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలులి చేపట్టామని వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో హాజరై ఈ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు. లిజిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మ గాని సత్యం,జిల్లా నాయకులు జానకిరాములు, ఆలకుంట్ల కొమరయ్యలి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



నీట్ పరీక్ష లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-గార్ల

నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటన పై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో శనివారం భీముడు అధ్యక్షతన జరిగిన మండల కౌన్సిల్ సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన నీట్ పరీక్ష లీకేజీ పై తక్షణమే నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించి నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నీట్ పరీక్షలు నిర్వహించి ఆయా విద్యార్థులకు న్యాయం చేయాలని లేని యెడల విద్యార్థులు, నిరుద్యోగులను ఐక్యం చేసి పార్లమెంటును ముట్టిడిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్నరాగం రమేష్, బట్టు వీరన్నడి వీరన్న, కె బిక్షమయ్య, భీమ్లా తదితరులు పాల్గొన్నారు.

యువతి అద్రుశ్యం.. కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

యువతి అదశ్యం పై కేసు నమోదు చేసిన ఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది.ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మర్రి గూడెం పంచాయతీ సరిహద్దు తండా కు చెందిన తేజావత్ శైలజ అనే యువతి ఈ నెల 20 తేదీ నుండి ఇంట్లో నుండి వెళ్లిపోయిందని చూట్టూ ప్రక్కలా, బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకీ లభించిందని చెప్పారు. శైలజా తల్లి తేజావత్ గంగా ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ తిరుమల చంద్రారెడ్డి శనివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాధరంగా పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ, సింగల్ విండో డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, జిల్లా యూత్ కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి, నాయకులు పగడాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

30న జరిగే విశ్వ సమాజం ఆవిర్భావ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 30 న వరంగల్ లో జరిగే విశ్వ సమాజం ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని బహుజన సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు వజ్రం నాగేశ్వర రావు అన్నారు.స్దానిక నెహ్రూ సెంటర్ లోని అమరవీరుల స్తూపం వద్ద విశ్వ సమాజం ఆవిర్భావ సభ గోడ పత్రిక ను శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. వరంగల్ లో జరిగే విశ్వ సమాజం ఆవిర్భావ సభకు ముఖ్యఅతిథిగా ప్రజా కవి జయరాజు, ప్రధాన వక్తగా కవి, విమర్శకుడు గుంటూరు లక్ష్మీ నరసయ్య పాల్గొంటున్నారని ఈ సభలో ప్రకతి వాదులు, ప్రజాస్వామ్యవాదులు, కవులు, కళాకారులు, మేధావులు ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల, వివిధ పార్టీల, సంఘాల నాయకులు గుండా వెంకట రెడ్డి, షేక్ జానీ, వీరాస్వామి, జానిమియా,రాములు, కె శ్రీనివాస్, యాకూబ్ పాష అశోక్, పాష,బి. నరసంహా రావు, అన్నం శ్రీనివాస రావు,సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ క్రీడా ప్రధికార హైదరాబాద్ వారి ఆదేశాలను సారం హైదరాబాద్ హక్కింపేట లోని పాఠశాల యందు 2024-25 ప్రవేశానికి 01/09/2015 నుండీ 31/08/2016 మధ్య జన్మించిన బాల బాలికలకు 4 వ తరగతి నందు ప్రవేశం కోరకు మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ హైస్కూల్ లో ఎంపిక మండల స్థాయిలో ఈ నేల అనగా 24/06/2024 సోమవారం నిర్వహించబడునని జిల్లా యువజన మరియు క్రీడా అధికారి బి.అనిల్, మండల విద్యా శాఖ అధికారి ఫుల్ చంద్ తెలిపారు. మండల కేంద్రంలో ఎంపికైనా బాల బాలికలు మాత్రమే జిల్లా స్థాయిలో జూన్ 29 నాడు మహబూబాబాద్ లోని ఎన్టీఆర్ స్టేడియం నందు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హత సాదించిన 20 మంది బాలురు 20 మంది బాలికలు జూన్ 29 నాడు జిల్లా స్థాయిలో జరిగే ఎంపీలకు ఎన్నుకోబడతారని తెలిపారు.

మొక్కజొన్న విత్తనాల కృత్రిక కొరత సృష్టిస్తున్న వ్యాపారులు



పట్టించుకోని వ్యవసాయ శాఖ అధికారులు

నవతెలంగాణ-గంగారం

గంగారం, కొత్తగూడ మండలాలలో డిమాండ్ ఉన్న మొక్కజొన్న విత్తనాలను కృత్రిమ కొరత సృష్టించి అధిక రేట్లకు అమ్ముతున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథ)గంగారం కొత్తగూడెం మండలాల కార్యదర్శి పూణ్యం ప్రభాకర్ డిమాండ్ చేశారు. నేడు మండలం లోని పందెం గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఎంకే 30 రకం మొక్కజొన్న విత్తనాలను ఒక గంగారం మండలంలోని 18 వేల ఎకరాల సాగు చేస్తున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఏర్పడుతున్న వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడుతుందని రైతాంగం నమ్ముతున్న మొక్కజొన్న విత్తనాలను అందుబాటులో ఉంచకపోవడం వ్యవసాయ శాఖ నిర్లక్ష్యమని అన్నారు. కొంతమంది వ్యాపారులు ఎందుకు పనికిరాని నాసిరకం విత్తనాలను అమ్ముతూ 900ధరను0డి1800 కు అమ్ముతున్నారని అన్నారు.మరికొందరు ఎంకే 30 రకం 2000 రూపాయలకు అమ్ముతున్నారని వ్యవసాయ శాఖ ఎందుకు పట్టించుకోవటం ఆయన లేదని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంబంధిత శాఖ అధికారులు తనిఖీలు చేసినట్టుగా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని గంభీర ప్రకటనలకే పరిమితమైందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అమాయక ఆదివాసి గిరిజన ఇతర పేదలకు అవసరమగు విత్తనాలను అందుబాటులో ఉంచకుండా వేరే రకం వాడమని చెప్పటంలో వ్యవసాయ శాఖ ఉద్దేశం ఏమిటో ఏమిటోనని ప్రభాకర్ అనుమానాన్ని వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని యుద్ధ ప్రాతిపదికన ఎన్కే 30 రకం మొక్కజొన్న విత్తనాన్ని ఏజెన్సీ ప్రాంత రైతాంగానికి అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎంకె 30 విత్తనాల కొరతపై సమగ్ర విచారణ జరపాలని లేదంటే ఉద్యమాన్ని తీవ్రతను చేస్తామని హెచ్చరించారు.ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు జోగరామయ్య గ్రామ నాయకులు నరసయ్య,లక్ష్మయ్య,సురేందర్, సదానంద చారి,జమిలి కిష్టయ్య వెంకటయ్య రామయ్యలి తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ పై కాంగ్రెస్ నాయకుల హర్షం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చెప్పిన విధంగా రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం సంతోషకరమని 5 సంవత్సరాల క్రితం తీసుకున్న రుణాలను సైతం మాఫీ చేయడం అభినందనీయమని మండల కాంగ్రెస్ నాయకుడు తండా రవి యాదవ్ అన్నారు శనివారం ఆయన చీకటాయపాలెం గ్రామంలో విలేకరుల తో మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చింది రైతు ప్రభుత్వమని ప్రతి రైతుకు రుణమాఫీ చేసి తీరుతారని ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత గతంలో రాజశేఖర్ రెడ్డిది ఇప్పుడు రేవంత్ రెడ్డి ది అని అన్నారు .

సారా అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి నట్లు సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు శనివారం మండలంలోని గుర్తురు, మడిపల్లి చిన్న మంగ్య తండా, పెద్ద మంగ్య తాండ గ్రామాలలో తనిఖీలు నిర్వహించి 500 లీటర్ల బెల్లం చేసి ఎనిమిది లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేశారు ఈ ముగ్గురిని తాసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు సిఐ తెలిపారు

చెంచు గిరిజన మహిళను చిత్రహింసలు పెట్టిన దోషులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

చెంచు గిరిజన మహిళను చిత్రహింసలు పెట్టిన దోషులను కఠినంగా శిక్షించాలని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోతి కిషన్ నాయక్ డిమాండ్ చేశారు శనివారం గిరిజన సంఘం కురవి మండల కమిటీ సమావేశం బానోత్ దేవా నాయక్ అధ్యక్షతన జరిగింది, అనంతరం జరిగిన సమావేశంలో గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ,చెంచు గిరిజన మహిళను చిత్రహింసలు దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలి అన్నారు. గిరిజన మహిళ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొని మెరుగైన వైద్యం అందించాలి అన్నారు.కొల్లాపూర్ నియోజక వర్గం మూలచింతలపల్లి చెంచుగూడెంలో జీవిస్తున్నటువంటి చెంచు ఈశ్వరమ్మ,భర్త ఈదయ్య వారిపై సమాజం తలదించుకునే విధంగా వారిపై దాడి చేసినటువంటి బండి వెంకటేశం.బండి శివ, సలేశ్వరమును కఠినంగా శిక్షించాలని ని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చెంచు తెగకు చెందిన గిరిజన మహిళను న్యాయం చేయాలని దోషులను కఠినంగా శిక్షించాలని. కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షులు బానోత్,దేవా నాయక్, మున్ని నాయక్, నిమ్మ శెట్టి రామచంద్రు, వెంకన్న,రాజుతదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
ఆదివారం | జూన్ 23, 2024 | www.navatelangana.com

సామాజిక శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భవిష్యత్ ఉద్యమ పోరాటాల ఆవశ్యకతను తెలిపే విధంగా జూలై 2, 3 న కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగే సామాజిక శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులపాటు జరిగే శిక్షణ తరగతులకు సుమారు 200 మంది హాజరుకానున్నట్లు తెలిపారు. దళిత, గిరిజనులకు ప్రభుత్వాలు అందించాల్సిన సంక్షేమ పథకాల బడ్జెట్ కేటాయింపులు లేక అభివృద్ధి కుంటుపడిందన్నారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సరైన వసతులు, పక్కాభవనాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాలలో దళితవా డల అభివృద్ధి ఆమడ దూరంలోనే నిలిచిపో యిందన్నారు. ప్రైవేట్ రంగం వేగంగా విస్త రిస్తుందని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాల్సిన పరిస్థితి అవసరమనీ తెలిపా రు. దళిత గిరిజన సమస్యలపై సమగ్రంగా చర్చ ఉంటుందన్నారు. విజ్ఞాన తరగతుల వలన భవిష్యత్తులో తీసుకోవలసిన ఉద్యమా లు, పోరాటాలు సంక్షేమంపై దష్టి పెట్టడా నికి కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఇ.మహేందర్, ఉపాధ్యక్షుడు ఆత్కూరి శ్రీధర్, జిల్లా కమిటీ సభ్యుడు లక్ష్మణ్, బుచ్చయ్య, సారన్న, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనం పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-మహాదేవపూర్



మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం మధ్యాహ్న భోజన కార్మికులు ఎంఈవోకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. గుడ్డుకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని లేనిపక్షంలో ప్రభుత్వమే గుడ్లను సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం పథకం నిర్వహణకు సబ్సిడీ ద్వారా గ్యాస్ అందించాలని, ఎలాంటి షరతులు లేకుండా మధ్యాహ్న భోజన కార్మికులకు బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలని, యూనిఫామ్‌తో పాటు సామాజిక భద్రత కల్పించాలని కోరారు. గత ప్రభుత్వంలో ప్రారంభించిన అల్పాహారం బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10 వేల వేతనం ఇస్తామన్న కాంగ్రెస్ ఎన్నికల నాటి హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్షురాలు శారద వెంకటమ్మ, సుజాత, బుజ్జయ్య పార్వతి, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోదావరి నదీ హారతి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ హైదరాబాద్ ఆదేశాల మేరకు ప్రతీనెల పౌర్ణమి రోజున గోదావరి నది హారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం మహదేవ్‌పూర్ శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి వారి దేవస్థానం కాళేశ్వరం నుంచి మంగళవాయిద్యాలు, వేదమంత్రాలతో గోదావరి నది వద్దకు వెళ్లి వేద పండితులు, అర్చక స్వాములు, గోదావరి నదీ హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు, సేవాసమితి, సభ్యులు, మహిళలు, పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని రామకిష్టాపూర్ (టి)గ్రామంలో శనివారం విద్యుత్ షాక్‌తో మహిళా మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గాజుల వెంకటలక్ష్మి (48) తన భర్త బిక్షపతితో కలసి తన కూతురు భూర భవాని ఇంటికి కొన్నిరోజుల క్రితం రావడం జరిగింది. కాగా శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి డోర్ మ్యాట్ తడవడంతో ఉదయం సుమారుగా 7 గంటల సమయంలో బయట ఉన్న బట్టలారేసుకునే తీగపై డోర్ మ్యాట్‌ను ఆరేస్తున్న క్రమంలో విద్యుత్‌వైరు తగిలి షాక్‌కుగురై కిందపడిపోయింది. దీంతో స్థానికులు, కుటుంబ సభ్యులు వైద్య చికిత్స కోసం చిట్యాల సివిల్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కాగా మృతురాలి కూతురు భూర భవాని ఫిర్యాదు మేరకు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై ప్రసాద్ తెలిపారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన నాయకులు

నవతెలంగాణ-గణపురం



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎరుకల గణపతి, బీజేవైఎం కళాశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, బీజేపీ మండల నాయకులు మాదాసు మొగిలి, చెలుమళ్ళ ప్రవీణ్‌లు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంని, గణపురం కోట గుళ్ళు గణపేశ్వరాలయంని ఒక్కసారి సందర్శించాలని బండి సంజయ్‌ని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి తప్పకుండా సమయం చూసుకొని వస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

కోటగుళ్ళలో దుగ్గొండి ఎంపీడీవో పూజలు

నవతెలంగాణ-గణపురం



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శనివారం దుగ్గొండి ఎంపీడీవో డాక్టర్ లెక్కల అరుంధతి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు గోవర్ధన వేణుగోపాలచార్యులు ఆమెను సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరుని వద్ద ప్రత్యేక పూజల అనంతరం శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

విద్యార్థుల ఎంపికకు లక్కీడ్రా

నవతెలంగాణ-మహాదేవపూర్

బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా 3, 5, 8వ తరగతులలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న గిరిజన విద్యార్థుల ఎంపికకు లక్కీ డ్రా నిర్వహిస్తున్నట్లు ఐటిడిఏ ఏటూరునాగారం, జయశంకర్, భూపాలపల్లి, జిల్లాల గిరిజన శాఖ డిప్యూటీ డైరెక్టర్, మహాదేవపూర్ గిరిజన బాలుర హాస్టల్ స్పెషల్ ఆఫీసర్ శారదా శివలక్ష్మి శనివారం ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను 3, 5, 8వ తరగతులలో ప్రవేశాలకు బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానించగా 128 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈ మేరకు విద్యార్థుల ఎంపిక ఈనెల 25వ తేదీన ఉదయం 11:30 గంటలకు ఐటిడిఏ ఏటూరు నాగారం కార్యాలయంలో లక్కీ డ్రా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులతో హాజరుకావాలని ఆమె కోరారు.

ప్రభుత్వం, అధికారులకు రుణపడిఉంటాం

- **ఏఐఏఎస్ జాతీయ అధ్యక్షులు మేడిపల్లి పాపయ్య**

నవతెలంగాణ-మహాదేవపూర్

బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ప్రభుత్వానికి అదే విధంగా కాలేశ్వరం ఎస్సై భవాని సేన ను కఠినంగా శిక్షించిన పోలీస్ శాఖకు ప్రత్యేక అభినందనలు తెలిపిన అఖిలభారత అంబేద్కర్ సంఘం జాతీయ అధ్యక్షులు మేడిపల్లి పాపయ్య శనివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాధిత మహిళను ప్రభుత్వమే అన్నివిధాల ఆదుకుని రాయితీ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, ఆదివాసి మహిళ దళిత హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కుడిమేత సరస్వతి, మాలమానాడు ఉత్తర తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పీక కిరణ్, లింగాల రామయ్య పొట్ల పోషం యుఐఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కలబాప, నాయకులు దీకొండ మల్లేష్, మెరుగు లక్ష్మణ్ వెన్నంపల్లి మహేష్ నేతకాని సంఘం మండల నాయకులు దుర్గం పోషం తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి బొగ్గుబ్లాక్‌ల ప్రైవేటీకరణను నిలిపివేయాలి



- **సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బంధు సాయిలు**
- **జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్‌లో నిరసన**

నవతెలంగాణ-భూపాలపల్లి

సింగరేణి బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, వేలం వేయకుండా సింగరేణికి అప్పగించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బంధు సాయిలు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ సర్కారు దేశవ్యాప్తంగా బొగ్గురంగంలో ఉన్న 67 బొగ్గు బ్లాకులను కార్పొరేట్ శక్తులకు అప్పగించడం కోసమే వేలం పాటలు వేస్తుందన్నారు. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలోని మందమర్రి ఏరియాలో ఉన్న శ్రావణ్‌పెల్లి కార్పొరేట్ శక్తులకు ఇవ్వడానికి వేలం వేసిందన్నారు. వేలంపాటను వెంటనే నిలుపుదల చేయాలని, సింగరేణికి బొగ్గు బ్లాక్‌లను అప్పగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం నుండి బొగ్గు శాఖ మంత్రిగా ఉన్నటువంటి కిషన్ రెడ్డి సింగరేణి రక్షణకోసం అనేక దఫాలుగా సింగరేణి ప్రాంతంలో పాద యాత్రలు చేసిన సందర్భాలున్నాయని తెలిపారు. కిషన్‌రెడ్డి బొగ్గుశాఖ మంత్రి కాగానే బొగ్గు రంగంలో ఉండే బ్లాకులను ప్రైవేటు చేయడానికి కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి, వేలం పాటలు పెట్టడం అనేది అత్యంత దుర్మార్గమైనటువంటి చర్య అన్నారు. మారు పేర్లు మారుస్తామని, సొంతింటి కల నెరవేరుస్తామని, ఇన్‌కం టాక్స్ రద్దు చేస్తామని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని అనేక రకాల వాగ్దానాలు కిషన్ రెడ్డి చేశారన్నారు. కిషన్ రెడ్డి పర్యటనలో బొగ్గు గనిని కార్మికులకు అనేక రకాల వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు.

ఏ ఒక్కటి కూడా అమలు చేసిన చరిత్ర లేదన్నారు. నెరవేర్చకపోగా బొగ్గు శాఖ మంత్రి కాగానే 67 బొగ్గు బ్లాక్లను ప్రైవేటు వాళ్లకు అప్పగించిన ప్రయత్నం చేయటం అనేది అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్ ల ప్రైవేటీకరణ నిలిపివేసి, బొగ్గుబ్లాక్‌లను సింగరేణికి అప్పగించాలని డిమాండ్ చేశారు. సింగరేణి మీద ఆధారపడి అనేక కుటుంబాలు బతుకుతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. బొగ్గు బ్లాకులను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వటం వలన కార్మికుల సంఖ్య కుదించబడుతుందన్నారు. కార్మికుల మీద ఆధారపడిన ప్రజల జీవనాధారం దెబ్బతింటుందన్నారు. ఇది సింగరేణి మనగడకే ప్రమాదకరమన్నారు. సిరుల వేణి సింగరేణిని రక్షించుకుందాం. సింగరేణి రక్షణ కోసం సమరశీల పోరాటాలు చేద్దాం... కేంద్ర ప్రభుత్వ మెడలు వంచుదాం... బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను ఆపేద్దామని, అన్ని కార్మిక సంఘాలను ఐక్యం చేద్దామని బిజెపి మినహా అన్ని రాజకీయ పార్టీలను కలిపి మోడీ సర్కారు ప్రభుత్వం మీద సమరశీల పోరాటాలు నిర్వహిద్దామన్నారు. ప్రజలు ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, యువజనలు, మేధావులు, మహిళలు, సకల జనులు మోడీ ప్రభుత్వ విధానాల్ని బొగ్గు రంగం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వి.రాజయ్య, ఆకుదారి రమేష్, సిహెచ్. రవికుమార్, బాపు, సాంబయ్య ప్రభాకర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వంగాల లక్ష్మి, ఎస్ పిఆర్డి నాయకులు గడప శేఖర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

అత్యాచార బాధిత మహిళ కానిస్టేబుల్‌కు రక్షణ కల్పించాలి

- **సర్వీస్ నుంచి తొలగించిన ఎస్సైతో మహిళా పీసీకి ప్రమాదం**
- **ప్రభుత్వపరంగా తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి**
- **జాతీయ, రాష్ట్ర ఎస్సీ కమిషన్‌లకు నివేదిక అందిస్తాం**
- **దళిత సంఘాల ఆధ్వర్యంలో డీఎస్పీకి ఫిర్యాదు**

నవతెలంగాణ-మల్హర్ రావు

భూపాలపల్లి జిల్లా కాటారం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ద్వారా అత్యాచారానికి గురైన మహిళా కానిస్టేబుల్ విషయంలో శనివారం దళిత సంఘాల ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు (గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ), ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్ట్ బొంకూరి మధు, ఉత్తర తెలంగాణ అధ్యక్షుడు పీక కిరణ్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సీనియర్ నాయకులు పొట్ల పోచయ్య, ఆదివాసి దళిత మహిళ హక్కుల సంఘం మహిళా కన్వీనర్ కుడిమెట్ల సరస్వతిలు మహిళా కానిస్టేబుల్‌కు ఎస్సై ద్వారా జరిగిన ఘటనకు సంబంధించిన పూర్తివివరాలను సేకరించారు. కాళేశ్వరం, మహాదేవపూర్ ప్రాంతాల్లో పర్యటించి ఎస్సైగా విధులు నిర్వహించిన సమయంలో భవానిగౌడ్ చేసిన పలు సంఘటనలను నివేదిక తయారు చేయడం జరిగిందని, ఆడవారి పట్ల కాళేశ్వరం పోలీస్ స్టేషన్‌కు వస్తున్న బాధితుల పట్ల ఆయన వ్యవహరించిన తీరు పలువురిని అడిగి తెలుసుకున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. పోలీసు ఉద్యోగాన్ని అడ్డం పెట్టుకొని బాధితులను అవమానిస్తూ వారిపట్ల దారుణంగా వ్యవహరించేవారని పలువురు కమిటీకి వివరించినట్లు తెలిపారు. మహిళా కానిస్టేబుల్ విషయంలో కూడా తనకు అధికారుల అండ ఉందన్న తెగింపుతో ఆమె పట్ల అమానుషంగా ప్రవర్తించారని కమిటీ దష్టికి తీసుకువచ్చారు.



యావత్ సమాజం సిగ్గుపడే విధంగా, పోలీస్ డిపార్టుమెంట్‌కు కళంకం తీసుకువచ్చిన ఎస్సైని ఉద్యోగం నుండి తొలగించడం తగిన శాస్త్రి జరిగిందన్నారు. కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి దష్టికి సంఘటనకు సంబంధించిన పలు విషయాలను కమిటీ తీసుకెళ్లినట్లు చెప్పారు. బాదిత కానిస్టేబుల్‌కు రక్షణ కల్పించాలని వినతి పత్రం అందజేశారు.

కాళేశ్వరం దేవస్థానం అభివృద్ధికి ప్రణాళికలు

అనుబంధ దేవాలయాన్ని పరిశీలించిన ఎండోమెంట్ ఎస్ఈ

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కాలేశ్వరం యొక్క అనుబంధ దేవాలయమైన శ్రీ సరస్వతి ఆలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ ఎస్ఈ వల్లినాయుగం స్థపతి మల్లికార్జున్‌రెడ్డి సందర్శించారు. కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. స్వామి వారు అనుబంధ దేవస్థానం ప్రాంగణంలో పాత సరస్వతి అమ్మవారి విగ్రహము, ఇతర పాత విగ్రహములను ఏం చేయాలనే విషయాలను చర్చించా రు. ప్రసాదశాల నుంచి బయటకు వచ్చే భక్తులు శ్రీసరస్వతి అమ్మవారిని దర్శించుకొనుటకు ప్రహరి గోడకు ద్వారము ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలించారు. అనంతరం ఈఓ మారుతికి తగు సూచనలు చేసి త్వరలోనే ప్రణాళికలతో పాటు నివేదికను దేవస్థానానికి అందజేస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన వెంట దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ ప్రధాన కార్యాలయం డీఈ సీహెచ్.రమేష్, ఏఈ దుర్గ ప్రసాద్, ఈవో ఏ మారుతి కార్యనిర్వాహణాధికారి, బి శ్రీనివాస్ సూపరింటెండెంట్, వేద పండితులు, ప్రధాన అర్చకులు, అర్చక స్వాములు, సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు



హైడ్రామా మధ్య మత్స్యశాఖ చైర్మన్ ఎన్నిక

- **చైర్మన్‌గా మల్లబోయిన రాజును ప్రకటించిన డీసీఓ శైలజ**

నవతెలంగాణ-గణపురం



అనుకున్నదొకటి, అయిందొకటి. గణపురం మత్స సంఘం చైర్మన్ ఎన్నికల్లో ప్రత్యేక ట్విస్ట్ ఏర్పడింది. మత్స్య సంఘం చైర్మన్ కోసం తొమ్మిది మంది డైరెక్టర్లు ఎన్నిక కాగా అందులో చైర్మన్, వైస్ చైర్మన్ కార్యదర్శులను ఎన్నుకోవాల్సి వుంది. ఈ క్రమంలో గెలిచిన డైరెక్టర్‌లందరూ కాంగ్రెస్ పార్టీ ప్యానల్ పై విజయం సాధించారు. దీంతో ఉప్పలయ్యకు అధిష్టానం చైర్మన్‌గా ప్రతిపాదించింది. ఆ ప్రతిపాదనను మిగతా డైరెక్టర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ క్రమంలో గత రెండు రోజులుగా చైర్మన్ పదవి కోసం మునగాల రమేష్, ఉప్పలయ్యలు పదవి కోసం తీవ్రంగా ప్రయత్నం చేశారు. ఒక దశలో ఎవరికి వారే డైరెక్టర్లతో క్యాంపు చేశారు. రెండవ రోజు శనివారం ఉదయం ఇరువురు తమ డైరెక్టర్‌లతో చైర్మన్ ఎన్నికకు హాజరయ్యారు. అనంతరం జరుగుతున్న పరిణామాలతో ఉప్పులయ్యకు చెందిన నలుగురు డైరెక్టర్లతో బయటకు వెళ్లారు. ఈ క్రమంలో ఐదుగురు సభ్యుల కోరం ఉండగా డీసీఓ శైలజ ఎన్నికను ఓటింగ్ ద్వారా నిర్వహించడం జరిగింది. ఓటింగ్‌లో చివరికి బుద్దారం గ్రామానికి చెందిన మల్ల బోయిన రాజు చైర్మన్‌గా ఎన్నికయ్యారు.

మత్స్య సంఘం చైర్మన్‌గా రాజు ....

గణపురం సంఘం చైర్మన్‌గా మల్లబోయిన రాజు, ఉపాధ్యక్షుడిగా గుండ్ల రాజు, కార్యదర్శిగా కొంతం గణపతి, డైరెక్టర్లుగా మునగాల రమేష్, దాట్ల రఘులు ఎన్నికైనటు డీసీఓ శైలజ ప్రకటించారు.

ఊపిరిపిల్చుకున్న ఎన్నికల అధికారి

మత్స్య సంఘం ఎన్నికల్లో మొదటి నుంచి ఏకగ్రీవ దిశగా వెళ్లి రసభసగా మారింది. ఈ క్రమంలో ఎన్నికలు నిర్వహించగా తొమ్మిది మంది డైరెక్టర్లు విజయం సాధించారు. మత్స్య సంఘం ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి చైర్మన్ ఎన్నిక వరకు ఎన్నికల అధికారి డీసీఓ శైలజకి తలనొప్పిగా మారింది. ఎట్టకేలకు మత్స్య చైర్మన్ ఎన్నిక పూర్తి కావడంతో ఎన్నికల అధికారి ఊపిరి పిల్చుకున్నారు.

ఎమ్మెల్యే సత్యనారాయణరావుకు కృతజ్ఞతలు

గణపురం మత్స్య సంఘం ఎన్నికల్లో చైర్మన్గా ఎన్నికైన మల్లబోయిన రాజు, ఉపాధ్యక్షుడు గుండ్లరాజు, కార్యదర్శి కొంతం గణపతిలు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులకు ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గణపురం మత్స్య సంఘం సభ్యులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత బ్రెస్ట్ స్క్రీనింగ్ టెస్ట్ క్యాంప్

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణి ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో జూలై 3న సింగరేణి మహిళా ఉద్యోగులు, అర్హత గల మహిళా డిపెండెంట్ ల కోసం ఉచిత బ్రెస్ట్ (రొమ్ము) స్క్రీనింగ్ టెస్ట్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఏరియా హాస్పిటల్ ముఖ్య వైద్యాధికారి డాక్టర్ పద్మజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంపిటెంట్ అథారిటీ ఆమోదించిన ప్రకారం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ , హైదరాబాద్ వారిచే " బ్రెస్ట్ (రొమ్ము)క్యాన్సర్ ను గుర్తిద్దాం- ఆదిలోనే నిర్మూలిద్దాం" అనే నినాదంతో ఉచిత బ్రెస్ట్ స్క్రీనింగ్ టెస్ట్ క్యాంప్ 45 సంవత్సరాల పైబడిన మహిళలకు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడునని పేర్కొన్నారు. ఉచిత స్క్రీనింగ్ టెస్ట్ కొరకు ఈనెల 24 నుండి 29వ తేదీ వరకు ఏరియా హాస్పిటల్ రూమ్ నెంబర్ 18 లో పేర్లు నమోదు చేసుకుని క్యాంపును విజయవంతం చేయవలసిందిగా ఆమె కోరారు.

మహాదేవపూర్ సీఐ బదిలీ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ సిఐ గాకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఐదు నెలల క్రితం మహాదేవపూర్ సిఐ గా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఇంటెలిజెన్స్ గా సిఐ గా పని చేసిన సీఐగా పనిచేసిన బి రాజేష్ రావు మహాదేవపూర్ సీఐగా బదిలీ చేయగా 5 నెలలు కాకముందే బదిలీ చేసి మల్టీ జోన్ ఐజి కి రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

అనారోగ్యంతో జీపీ కార్మికుడు మృతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొండంపేటకు చెందిన పంచాయతీ కార్మికుడు శనిగరపు మహేష్ (30) అనారోగ్యంతో బాదపడుతూ మృతి చెందాడు. మృతుడి అంత్యక్రియలు స్థానికంగా జరగగా మండల కారోబార్, పంచాయతీ సంఘం అధ్యఓుడు కనుకుల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి నారా శేఖర్‌తో పాటు తోటి సఫాయి కార్మికులు పాల్గొని నివాళులర్పించారు. మహేష్ అకాల మృతితో కుటుంబం రోడ్డు పడిం దని బాదిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని పంచాయతీ కార్మికుల సంఘం నాయకులు, గ్రామస్తులు కోరారు.

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద 2024-25 సంవత్సరానికి పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఉపాధిహామీ ఏపీఓ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా 'నవతెలంగాణ'తో వారు మాట్లాడారు. ఈ పథకానికి ఎవరు అర్హులో..? ఎవరు దరఖాస్తు చేసుకోవాలో వివరాలను వెల్లడించారు. మొత్తం కుటుంబ సభ్యులది కలిపి 2 నుంచి 5 ఎకరాలలోపు పట్టాదారు పాసు పుస్తకం, ఉపాధి హామీ జాబ్ కార్డు, బోరు బావి, ఎలక్ట్రిసిటీ కలిగి ఉన్న చిన్న, సన్నకారు రైతులు అర్హులని తెలిపారు. అర్హులైన వారు రైతు దరఖాస్తు పత్రంతో పట్టా పాసుపుస్తకం, బ్యాంక్ అకౌంట్ పుస్తకం, ఆధార్, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు, పాన్‌కార్డు నకలుతో పాటు 3 పాస్‌పోర్టు సైజు ఫోటోలు, పంచాయతీ తీర్మానం చేసిన పత్రంతో పంచాయతీ కార్యదర్శి లేదా ఏఈఓ లేదా ఈజీఎస్ ఏపీఓకు సమర్పించాలని తెలిపారు. ఈ పథకం కింద మామిడి, జామ, నిమ్మ దానిమ్మ, సీతాఫలం, మునగ, కొబ్బరి (గట్ల వెంబడి మాత్రమే), డ్రాగన్ ఫ్రూట్ (కేవలం అర ఎకరాకు మాత్రమే), సపోటా, ఆయిల్‌ఫాం, బత్తాయి, అల్లనేరేడు పంట్ల తోటల పెంపకం చేపట్టవచ్చని తెలిపారు. ఈ పథకంలో తోట పెంచుకోవడానికి, గుంతలు తీయుటకు, మొక్కలు నాటడానికి, ఊతకర్ర కట్టడానికి, మొక్కలు కొనుగోలు చేయడానికి, ఎరువులు వేయడానికి, నెలనెలా పర్యవేక్షణ చేయడానికి ఇలా మూడు సంవత్సరాల వరకు ఉపాధి పథకం, ఉద్యానవ శాఖ, మైక్రో ఇరిగేషన్ ద్వారా యాజమాన్యం డబ్బులు 100 శాతం చెల్లించబడుతాయని వారు పేర్కొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాల కోసం పోటీలు

- **మండల విద్యాశాఖ అధికారి రఘుపతి**

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ ఆధ్వర్యంలో నడిచే హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్ నందు 4వ తరగతిలో ప్రవేశాల కొరకు మండల స్థాయి ఎంపికలు నిర్వహించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరుగు ఎంపిక పోటీలకు విద్యార్థులను పంపించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికలకు వచ్చే అభ్యర్థుల వయస్సు 4వ తరగతి కొరకు 8-9 సంవత్సరాలలోపు (01.09.2015 నుంచి 31.08.2016 లోపు) ఉండాలని తెలిపారు. 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులని, మండల స్థాయిలో ఎంపికలు జూన్ 25వ తేదీన నిర్వహించబడుతుందని తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన 4వ తరగతి విద్యార్థులకు జిల్లాస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుంది. ఆసక్తి గల విద్యార్థులు పాఠశాల స్టడీ, ఏజ్ సర్టిఫికెట్, లేటెస్ట్ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో(కలర్), మూడవ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, ఆధార్ కార్డు, కమ్యూనిటీ సర్టిఫికెట్ ఒరిజినల్, మూడు సెట్ల జిరాక్స్ పత్రాలతో శనివారం నుండి జూన్ 25వ తేదీ వరకు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

పరీక్షలకు ఎత్తు, బరువు, 30 మీటర్లు ఫ్లేయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, షటిల్ రన్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, 1కేజీ, మెడిసిన్ బాల్ పుట్, 800 మీటర్స్ రన్, మెడికల్ టెస్ట్ ఏజ్ వెరిఫికేషన్ నిర్వహించబడుతుందన్నారు. మరిన్ని వివరాలకు ఎ.రాజు (సిసిఓ) ఎంఆర్సీ మహాదేవపూర్ సెల్ నెంబర్ 9490580446 ను సంప్రదించాలని తెలిపారు.

రైతన్నపై సాగు భారం - కాడెడ్లు కనుమరుగు

- **యంత్రాలతో దుక్కుల సాగు...రెట్టింపైన పెట్టుబడి వ్యయం**

నవతెలంగాణ-మల్హర్‌రావు

వ్యవసాయమే ప్రధాన జీవనాదరమైన రైతులకు ఏటా పెట్టుబడి వ్యయం పెరిగి వారికి సాగు బారమవుతోంది. వ్యవసాయ పనుల్లో రైతులకు ఆసరా నిలిచే కాడేడ్లు రానురాను కనుమరుగైయ్యాయి. యంత్రాలు, ట్రాక్టర్ల వాడకం పెరిగిపోవడంతో ఇంధనాలైన డీజిల్, పెట్రోల్ రేట్లు అధికంగా పెరగడంతో పంటల సాగుకు భారంగా మారుతోంది. ట్రాక్టర్ యజమానులు గంటకు రూ.1200 నుంచి రూ.1500 వరకు డిమాండ్ చేస్తున్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆర్థిక భారమైన వ్యవసాయ పనులు చేయిస్తున్నారు. ఏటా పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్న దానికి అనుగుణంగా మద్దతు ధరలు పెరగకపోవడంతో రైతులు నిరాశ చెందుతున్నారు.

భారం పశుపోషణ ...

పశుపోషణ భారంగా మరడంతో రోజురోజుకూ వ్యవసాయంలో కాడెద్దుల వినియోగం తగ్గుతుంది. ఒకప్పుడు ప్రతి గ్రామంలో అధికశాతం కుటుంబాల్లో కాడెద్దులు ఉండగా వాటితో పనులు చేయించేవారు. ప్రస్తుతం వ్యవసాయంలో పనులు చేపట్టేందుకు కాడెద్దులు కనిపించడం లేదు. అలాగే రైతులు పశువులను పెంచడానికి అంతగా ఆసక్తి చూపడం లేదు. ఏ గ్రామంలో చూసిన ట్రాక్టర్ల వినియోగం పెరిగిపోయింది.

పెరిగిన యంత్రాల వాడకం....

వ్యవసాయ పనులను కూలీలపై ఆధారపడకుండా ట్రాక్టర్ల ద్వారా చేపడుతున్నారు. ప్రత్తి కర్రలను తొలగించడానికి ఎకరాకు రూ.800 నుంచి రూ.1000, దుక్కి దున్నదానికి ఎకరాకు రూ.1200 నుంచి రూ.1500 చెల్లించాల్సి వస్తుంది. విత్తనాలు వేసే సమయంలో భూమిని చదును చేయడానికి రోటవేటర్ ఎకరాకు రూ.1200 నుంచి రూ.1400 వరకు చెల్లిస్తున్నారు. గ్రామాల్లో ఒక్కసారి ట్రాక్టర్లకు డిమాండ్ పెరగడంతో కాడెడ్లు కనుమరుగైయ్యాయి. దీంతో రైతులపై సాగు భారం పడింది.

ఎన్ఐటీ కర్ణాటకలో సీటు సాధించిన నిరుపేద విద్యార్థి

ఆర్థికసాయం కోసం ఎదురుచూపు

దాతలు ముందుకు రావాలని గ్రామస్తులు వేడుకోలు

నవతెలంగాణ-తాడ్వాయి

ఎన్ఐటి సూరత్కల్ కర్ణాటకలో ఎన్ఐటి సీటు సాధించిన ఊరట్టం గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తూరు (జంపంగవాయి) గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి అనుముల శ్రీకాంత్‌కు ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామస్తులు, కొన్ని స్వచ్ఛంద సంఘాలు, స్థానిక పార్టీల నాయకులు ఆర్థిక సహాయం చేశారు. కానీ అవి ఫీజు కట్టడానికి సరిపోవడం లేదని బాధపడుతున్నట్లు తెలిపారు. తండ్రిని కోల్పోయి కష్టపడి కూలినాలి, హమాలీ పని చేసుకొని ఉన్నత చదువులు చదువుతున్న అనుముల శ్రీకాంత్ ఇంకా దాతలు ఆర్థిక సాయం అందించాలని కోరు కుంటున్నారు. చదువుకునే ఆర్థిక స్తోమత లేక పోవడంతో పేద విద్యార్థి అయినా శ్రీకాంత చదువు మధ్యలో ఆగిపోయే అవకాశం ఉందని, అతని చదువుకు ఆటంకం కలగకుండా దాతలు సహక రించాలని గ్రామస్తులు వేడు కుంటున్నారు. సహాయం చేసే దాతలు 8985056970 ఫోన్ పే చేయాలని కోరారు.



రెండ్రోజులు నీటి సరఫరా బంద్

ఫిల్టర్‌బెడ్ పరిధిలో పైపులైన్ మరమత్తులు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ దేశాయిపేట ప్రతాపరుద్ర ఫిల్టర్‌బెడ్ పరిధిలో పైపులైన్ మరమత్తు పనులు కొనసాగుతున్నందున రెండ్రోజులు (సోమ, మంగళవారం) నీటి సరఫరా ఉండదని, ఫిల్టర్‌బెడ్ పరిధి ప్రాంతాల ప్రజలు సహకరించాలని బల్దియా ఈఈ శ్రీనివాస్‌రావు నేడోక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఫిల్టర్‌బెడ్ పరిధిలోని ప్రాంతాలైన దేశాయిపేట, కొత్తవాడ, ఆటో నగర్, పోచమ్మ మైదాన్ ఎల్‌బీనగర్, కాశిబుగ్గ, కంటి హాస్పిటల్, ఎంజీఎం ఆసుపత్రి ప్రాంతం, కేఎంసీ మట్టెవాడ, వరంగల్ చౌరస్తా, బట్టల బజార్, సంతోషి మాతా కాలనీ ప్రాంతం, హంటర్ రోడ్, చార్‌బౌలీ గోవింద రాజులగుట్ట క్రిస్టియన్ కాలనీ, లేబర్ కాలనీ, ఎస్ఆర్‌టీ, ఎనుమాముల, ఆరెపల్లి, కొత్తపేట, గొర్రెకుంట, కీర్తినగర్, పైడిపల్లి, మొగిలి చర్ల, ధర్మారం ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదని ప్రజలు గమ నించి సహకరించాలని ఈఈ కోరారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం మేకల జ్యోతి-కుమారస్వామి దంపతులు వడ్లకొండ వాస్తవ్యులు తమ వంతు సహాయంగా విరాళం 10,116 నగదు రూపకంగా శనివారం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఇస్లావత్ నరేష్ బదిలీపై నెక్కొండకు వెళ్తుండడంతో ఇల్లంద బ్రాంచ్ సిబ్బంది, కస్టమర్లు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బ్యాంక్ ఉద్యోగులు శ్రీనివాస్, వంశీకృష్ణ, రమేష్, సురేష్, రాజశేఖర్, గ్రామ సీనియర్ ఖాతాదారులు నర్సింహారెడ్డి, కష్టారెడ్డి, లింగమూర్తి,మురళి నాయక్,సంతోష్ పాల్గొన్నారు.

ప్రీ మెట్రిక్ వసతి గహాల్లో ప్రత్యేక సదుపాయాలు

ఎస్సీ బాలుర వసతి గహం అధికారి కంజర్ల రవికుమార్

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థుల సంక్షేమం కోసం ప్రీ మెట్రిక్ వసతి గహాల్లో ప్రత్యేక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి విద్యాభివద్ధికి కషి చేస్తోందని ఎస్సీ బాలుర వసతి గహం అధికారి కంజర్ల రవి కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వసతి గహంలో జూన్ నెలా 12నుండి అడ్మిషన్లు ప్రారంభమైనందున తల్లిదండ్రులు గ్రహించి వెంటనే తమ పిల్లలను సంబంధిత హాస్టల్‌లో చెప్పించాలని కోరారు.

పత్రాలు లేకుండా వాహనాలు నడపొద్దు

నవతెలంగాణ-పర్వతగిరి



వాహనదారులు సంబంధిత పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసు కుంటామని ఎస్సై జి వెంకన్న నాయక్ తెలిపారు. మండల కేంద్రంలో శనివారం సాయంత్రం విస్తత వాహన తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్సై పేర్కొన్నారు. పత్రాలు లేని వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. తనిఖీలో కానిస్టేబుల్ నరేష్ తదితరులున్నారు.

ట్రాన్స్‌ఫర్ స్టేషన్ పనులను పూర్తి చేయండి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



యుద్ధ ప్రాతిపదికన ట్రాన్స్ఫర్ స్టేషన్ పనులను పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానా జీ వాకడే అధికారులను ఆదే శించారు. వరంగల్ పరిధి పోతన నగర్ హన్మకొండ పరిధిలోని బాల సముద్రం లో బల్దియా నిర్మిస్తున్న ట్రాన్స్ఫర్ స్టేషన్‌ల పనుల పురోగతిని శనివారం కమిషనర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి పర్యటించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సివిల్ పనులలో వేగం పెంచి త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈలు రాజయ్య, సంజయ్ కుమార్, డిఈ రవికుమార్, ఏఈ సంతోష్, ఎస్ ఐ శ్యామ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా నిలిచేది కాంగ్రెస్సే

నవతెలంగాణ-పరకాల



రాష్ట్రంలో రైతులకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, టౌన్ ఎస్సీసెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళిలు అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక బస్టాండ్ కూడలిలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన వాగ్దానం మేరకు అసెంబ్లీలో మంత్రుల తీర్మానంతో ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేయాలని ఆమోదించడం రాష్ట్ర చరిత్రలో హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, నాయకులు సోద రామకృష్ణ, మడికొండ సంపత్, బండి సాధానందం ,బొచ్చు భాస్కర్ బొమ్మ కంటి చంద్రమౌళి ,మచ్చ సుమన్, బొచ్చు అనంతరావు, బొబ్బిలి ,చిన్నాలగనాథ్, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

రుణమాఫీ నిర్ణయం హర్షణీయం

నవతెలంగాణ-నడికూడ



సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు కలసి 2018 డిసెంబర్ 12 నుండి 2023 డిసెంబర్ 9 వరకు తీసుకున్న రైతురుణ మాఫీ రూ.2 లక్షల వరకు ప్రకటించిన గడువులోగా ఏకకాలంలో మాఫీ చేస్తామని ప్రకటించడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షుడు వరికెల కిషన్ రావు రైతుల పక్షాన సీఎం, మంత్రివర్గానికి కతజ్ఞతలు తెలిపారు.

రామప్పను అన్ని విధాలా అభివృద్ధి చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రసాద్ స్కీం అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

పర్యాటకులు మౌలిక సదుపాయాల కల్పన

నవతెలంగాణ-ములుగు



ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో దివాకర టి.ఎస్. పురావస్తు శాఖ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ప్రసాద్ స్కీంలో భాగంగా జరుగుతున్నా అభివృద్ధి పనుల వివరాల గూర్చి పురావస్తు శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రసాద్ స్కీంలో భాగంగా 10 ఎకర స్థల విస్తీర్ణం లో 61.99 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం జరుగుతున్నా ఇంటర్ప్రిటేషన్ సెంటర్ పనులను వేగవంతం చేయాలని రామప్ప దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని, రామప్పకు వచ్చే పర్యాటకులు స్టాల్స్, ఫుడ్ కోర్ట్, పార్క్, ఆడిటోరియం, టాయిలెట్స్, బ్యాటరీ వెహికిల్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన అనంతరం యునెస్కో నియమ నిబంధనల ప్రకారం రామప్ప దేవాలయం పరిసరాలలో ఉన్న శివాలయం, గొల్లగుడి దేవాలయాలు రామప్ప దేవాలయం ఒకే ప్రాంగణంలో ఉండాలని వాటికి సంబంధించిన స్థల సర్వేలు నిర్వహించాలని పురావస్తు శాఖ అధికారులు కలెక్టర్ ను కోరారు. శివాలయం , గొల్లగూడి పరిసర ప్రాంతాలను త్వరలోనే కలెక్టర్ పర్శిలించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశం లో కేంద్ర పురావస్తు శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ రోహిణి పాండే అంబేద్కర్, జిల్లా పురావస్తు శాఖ అధికారి యం.మల్లేష్ , పురావస్తు శాఖ సర్వేయర్ ప్రశాంత్, ఏఈ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-పర్వతగిరి



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పొందు పరిచిన ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీని శనివారం ప్రకటించింది.ఈ సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్, పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, గంగాధర్ రావు,సునీల్ రావు,అక్బర్ పాషా, ఎర్రబెల్లి వేంకటేశ్వర రావు, చల్లా వెంకన్న, కూసం రాంచందర్, వేంకటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్, శ్రీశైలం పాల్గొన్నారు.

వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై అంబేద్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సీఎం రేవంత్‌రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ,కౌన్సిలర్లు సమ్మెట సుదీర్ గౌడ్, మంచాల రామకష్ణ,తుమ్మల రవీందర్,నాయకులు పోశాల వెంకన్న గౌడ్,సిలువేరు శ్రీధర్ యాదవ్ పాల్గొన్నారు.

సంగెం : రైతులకు రూ.2లక్షల రుణమాఫీపై మంత్రి మండలి ఆమోద ముద్ర వేసినందుకుగాను కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, మండల పార్టీ అధ్యక్షుడు చోల్లేటి మాధవరెడ్డి, పరకాల అధికార ప్రతినిధి జనగాం రమేష్, ఎంపీటీసీలు గూడ సంపత్‌రెడ్డి, గుగులోతు వీరమ్మ,కట్ల సుమలతనరేష్, చిదురాల రజితరాజు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండల కేంద్రంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీపై రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. పిసిసి సభ్యులు, డోర్నకల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

పంట రుణమాఫీ ఘనత కాంగ్రెస్ పార్టీదే

కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు,

నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్

నవతెలంగాణ-ములుగు



కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ అని,గత కాంగ్రెస్ హయాంలో ఏకకాలంలో లక్ష రూపాయల పంట రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదనీ కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో మండల అధ్యక్షులు ఎండీ చాంద్‌పాషా ఆధ్వర్యంలో శనివారం ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ హాజరై మాట్లాడారు. ఏకకాలంలో రైతులకు 2లక్షలు పంట రుణమాఫీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసి రెండు లక్షల రుణ మాఫీ చేయాలని ఆదేశాలను జారీ చేసినందున జిల్లా రైతుల పక్షాన రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, యూత్ నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.

గిరిజన విశ్వవిద్యాలయ స్థలం చుట్టూ సరిహద్దు స్థంభాలు ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు



గిరిజన విశ్వవిద్యాలయ స్థలం చుట్టూ సరిహద్దు స్థంభాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. రెవిన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ములుగు జిల్లా కేంద్రం లోని గట్టమ్మ దేవాలయం ఎదురు గిరిజన విశ్వవిద్యాలయానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన యూనివర్సిటీ కోసం మొత్తం 337 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగిందని, సంబంధిత స్థలాన్ని రెవెన్యూ అధికారులు ట్రైబల్ వెల్ఫేర్ శాఖకు బదలాయింపు చేయడం జరిగిందని అన్నారు.ఈ సంవత్సరం యూనివర్సిటీ ఏర్పాటులో భాగంగా తాత్కాలిక తరగతుల నిర్వహణ ములుగు మండలంలోని ట్రైబల్ యూత్ ట్రైనింగ్ సెంటర్ జకారంలో తరగతులు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. 337ఎకరాల స్థలాన్ని ఎవరు ఆక్రమించకుండా చుట్టూ సరిహద్దు స్థంభాలు ఏర్పాటు చేయాలని, స్థలాన్ని ఎవరు ఆక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్‌జి, ఆర్డీఓ కే సత్యపాల్‌రెడ్డి, తహసిల్దార్ విజయభాస్కర్, ఆర్ఐ విజేందర్, సర్వేయర్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు దేవునిగుట్టపై వరద పాశం

నవతెలంగాణ-ములుగు



ములుగు మండలం కొత్తూరు గ్రామం సమీపంలోని దేవునిగుట్టపై దేవాలయం వద్ద శనివారం వరద పాశం కార్యక్రమాన్ని గ్రామస్తులు నిర్వహించారు. ప్రతి ఏడాది తొలకరి సమయంలో గ్రామస్తులంతా కలిసి అడవి మార్గాన దేవునిగుట్ట ఆలయంపైకి వెళ్లి బియ్యం, బెల్లం, పాలు, కుడుకలతో కలిపి పాశం బువ్వ తయారు చేసి లక్ష్మీ నరసింహ స్వామికి నైవేద్యం సమర్పించారు. అనంతరం దేవాలయం ముందు ఉన్న పెద్ద బండరాయిపై వరుసగా పాశం బువ్వను పోసి గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు, పిల్లలు అందరూ కలిసి నాకారు. ఇలా చేయడం వల్ల వర్షాలు కురుస్తాయని ఇక్కడి ప్రజలు విశ్వసిస్తారు. ఈ ఆచారం తమ పూర్వీకుల కాలం నాటి నుండి వస్తుందని గ్రామస్తులు తెలిపారు. వరద పాశం కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వీరమనేని కిషన్ రావు, ఉపాధ్యక్షుడు అక్కల సంపత్, కార్యదర్శి కంచె చంద్రమోహన్, కోశాధికారి గట్టి సుదర్శన్, బండి రమేష్, గ్రామ పెద్దలు వీరమనేని రవీందర్ రావు, అప్పని రాం బాబు, మేడ చిన్న సమ్మి రెడ్డి, గోపు రాజ్ కుమార్, అక్కల మాధవులు, దొమ్మటి మల్లయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

మేడ్ హెల్త్ హాస్పిటల్ ప్రారంభోత్సవం

నవతెలంగాణ-నయీమ్ నగర్



డాక్టర్ మానస, డాక్టర్ శ్రీపాల్ చే నిర్మించిన మేడ్ హెల్త్ హాస్పిటల్ 100ఫీట్ రోడ్ శ్యామల గార్డెన్ ఎదురుగా వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , మేయర్ గుండు సుధారాణి మాజీ ఎంపీ పసునూరి దయాకర్ రావు మరియు 56వ డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్ శనివారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యజమాన్యానికి హదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మేడ్ హెల్త్ హాస్పిటల్ ప్రజలకు మంచి ఆరోగ్య సేవలు అందించాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి కోరారు.

రుణమాఫీ నిర్ణయం పట్ల హర్షం

నవతెలంగాణ-వెంకటాపురం



కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల రుణాలు రూ.2లక్షలు మాఫీ చేస్తామని రాహుల్‌గాంధీ వరంగల్‌లో జరిగిన డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీనిశుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆగస్ట్ 15లోపు రూ.2 లక్షల లోపు రైతు రుణాలు మాఫీ చేసి తీరుతామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం పట్ల భద్రాచలం నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు హర్షం వ్యక్తం చేశారు. శనివారం కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు జల్లిగంపల కళాధర్‌రావు, యువ నాయకులు బాలసాని వేణు, ఎంపీటీసీ సీతాదేవి, ఎంపీటీసీ గార్లపాటి రవి, గుండమల్ల కిరణ్ చిట్టెం వాసు మంచాల భూషణం, చిట్టిమళ్ల దేవా పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని దామెరవాయి గ్రామంలో ఆదివారం జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించే మెగా రక్తదాన శిబిరానికి యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాల యువత ముందుకు రావాలని కోరారు. ప్రమాదాలు గాయపడిన వారికి, అత్యవసర చికిత్సలు అవసరమైన వారికి రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

ఎస్సైని సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-ములుగు

నూతనంగా ములుగు జిల్లా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ వెంకటేశ్వర్‌రావును శనివారం ఎమ్మార్పీఎస్ టిఎస్ నాయకులు జిల్లా అధ్యక్షులు గద్దం భద్రయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ఉట్ల మోహన్, ఎంపెల్లి ముత్తేషు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు టీఎస్ పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన జక్కి ప్రభాకర్ (54) తన ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శనివారం చోటు చేసుకుంది. పస్రా ఎస్సై కమలాకర్ తెలిపిన వివరాల ప్రకారం...ప్రభాకర్ ఈనెల 20న సమీపంలోనితన అక్క ఇంటి వద్ద భోజనం చేసి రావడం జరిగిందని అప్పటి నుండి కనిపించకపోవడంతో శనివారం ప్రభాకర్ కోసం అతని స్నేహితుడు కిటికీ నుండి చూడగా ఫ్యానుకు ఉరి వేసుకుని మతి చెందినట్లు కనిపించినట్లు తెలిపారు. మతుని అన్న జయరాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ములుగు తరలించడం జరిగిందని అన్నారు.

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎన్జీఎస్ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్

నవతెలంగాణ-ములుగు



జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ను టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలు రాజు , కార్యదర్శి మేడి చైతన్య ఆధ్వర్యంలో శని వారం ఫోర్త్ క్లాస్ ఫోరం అధ్యక్షులు గుగులోతు రమేష్, కార్యదర్శి రాజేశ్వరరావు, కోశా ధికారి రాజేందర్, వైస్ ప్రెసిడెంట్స్ ఐలమ్మ ,ఆగయ్య, కార్యవర్గ సభ్యులు రమాదేవి, సాజీద్, యశ్వంత్, నారాయణ, పోషాలు, శ్రీకాంత్‌లు మర్యాదపూర్వకంగా కలిసి బహుమతి అందజేసి శాలువాతో సన్మానించారు.

నేడు ములుగు పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం


ఎన్పీడీసీఎల్ ఏఈ సాయి కృష్ణ

నవతెలంగాణ-ములుగు

మండలంలోని ములుగు సబ్ స్టేషన్ పరిధిలోని ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సాయికృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలి పారు. ములుగు సబ్‌స్టేషన్ పరిధి లోని ఒకటవ ఫీడర్‌లోని శ్రీనివాస కాలనీ, వీవర్స్ కాలనీ, ప్రగతి కాలనీ, పత్తి పల్లి రోడ్డులో ఉదయం 10గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్తు అంతరాయం కలుగుతుందని, వినియోగ దారులు సహకరించాలని కోరారు.

గాలి వాన బీభత్సం

నవతెలంగాణ-తాడ్వాయి




మండలంలో సాయంత్రం సమయంలో గాలివాన తీవ్ర బీభత్సం సష్టించింది. సుమారు సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన వాన 6 గంటల వరకు ఒక గంట ఏకధాటిగా ఉరుములు మెరుపులతో వాన కురిసింది. గంట పాటు పెనుగాళ్లు భయానక వాతావరణ సష్టించాయి. దుమ్ము ధూళితో కూడిన గాలి వానలు పలు గ్రామాల్లో పూరి గుడిసెల కమ్మలు లేచిపోయాయి. గంగారం గ్రామపంచాయతీ పరిధిలో గల బంజర ఎల్లాపూర్ లో పుణెం సంపత్ కుమార్ చెందిన ఇల్లు గోడలు కూలిపోయాయి. ప్రభుత్వం స్పందించి వర్షానికి కూలిపోయిన గోడలకు నష్టపరిహారం చెల్లించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

గిరిజనుల అభివద్ధే కాంగ్రెస్ లక్ష్యం

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలంగాణ రాష్ట్రంలో వెనుక బడిన గిరిజనులకు అభివద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా జిల్లా పరిషత్ కార్యాలయంలో మహ బూబాద్ ఎంపీ కోరిక బలరాంనాయక్ ఆత్మీయ సమావేశములో ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్ తెగలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కట్టుబడి ఉందని తెలిపారు. జనాభాలో కనిష్ట స్థాయిలో ఉన్న గిరిజనులు గిరిజన తండాలకు సంక్షేమ ఫలాలు పూర్తిస్థాయిలో లబ్ధి చేకూర్చేలా కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలు చేసి వారిని విస్మరించారని ఆరోపించారు.కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, మురళినాయక్, రామచంద్రనాయక్, ఏసిపి దేవేందర్‌రెడ్డి, యువజనకాంగ్రెస్ రాష్ట్రఅధికార ప్రతినిధి వినోద్ నాయక్ పాల్గొన్నారు.

ఒలింపిక్స్‌కు నగాల్!

టెన్నిస్ స్టార్‌కు బెర్త్ లాంఛనమే



న్యూఢిల్లీ : భారత టెన్నిస్ ఆటగాడు సుమిత్ నగాల్ 2024 పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాడు. ఏటీపీ ర్యాంకింగ్స్‌లో సుమిత్ నగాల్ కంటే మెరుగైన ర్యాంక్ ఆటగాళ్లు పారిస్ బరి నుంచి తప్పుకున్నారు. దీంతో విశ్వక్రీడల్లో పోటీపడే అవకాశం సుమిత నగాల్‌కు దక్కనుంది. ఈ మేరకు సుమిత్ నగాల్ సోషల్ మీడియా వేదికగా పారిస్ ఒలింపిక్స్ అర్హతను ప్రకటించాడు. '2024 పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన విషయాన్ని మీతో పంచుకునేందుకు ఎంతో సంతోషిస్తున్నాను. నా కెరీర్‌లో ఇదో శిఖర సమాన ఘట్టం. ఒలింపిక్స్‌కు నా హృదయంలో ఎప్పుడూ ప్రత్యేక స్థానమే ఉంటుందని' నగాల్ సోషల్‌మీడియా వేదికగా పేర్కొన్నాడు. అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) జులై 4న పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన ఆటగాళ్ల జాబితాను విడుదల చేయనుంది. ఈ జాబితాలో సుమిత్ నగాల్ చోటు దక్కించుకోవటం లాంఛనమే. 26 ఏండ్ల నగాల్ ...వరుసగా రెండుసార్లు ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన రెండో భారత సింగిల్స్ టెన్నిస్ ప్లేయర్‌గా నిలువనున్నాడు. లియాండర్ పేస్ 1992, 1996, 2000 ఒలింపిక్స్‌లో సింగిల్స్‌లో పోటీపడ్డాడు. 1996 ఒలింపిక్స్‌లో లియాండర్ పేస్ కాంస్య పతకం సాధించిన సంగతి తెలిసిందే.

పారిస్‌లో పతకం సాధిస్తా!



స్టార్ షూటర్ ఇషా సింగ్

హైదరాబాద్ : 2024 పారిస్ ఒలింపిక్స్‌లో పతకం సాధిస్తానని హైదరాబాద్ స్టార్ షూటర్ ఇషా సింగ్ ఆత్మవిశ్వాసం వెలిబుచ్చింది. 'ఒలింపిక్స్‌లో భారత్‌కు ప్రాతినిథ్యం వహించటం నా స్వప్నం. ఆ కల నేరవేరింది. ఇక మిగిలింది పారిస్‌లో పతకం ముద్దాడటమే. ఏడేం డ్ల శ్రమకు ప్రతిఫలమే పారిస్ ఒలింపిక్స్ బెర్త్. ఈ సువ ర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాను' అని శనివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇషా సింగ్ దీమా వ్యక్తం చేసింది.

భారత స్టార్ ఆల్‌రౌండర్, వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్య (50 నాటౌట్) అజేయ అర్థ సెంచరీతో చెలరేగాడు. ఆంటిగ్వాలో పంత్, దూబె, కోహ్లి సైతం మెరువగా హార్దిక్ పాండ్య అదిరే ముగింపు అందించాడు. భారత బ్యాటర్ల సమిష్టి ప్రదర్శనతో వివ్ రిచర్డ్స్ స్టేడియంలో టీమ్ ఇండియా అత్యధిక స్కోరు 196/5 సాధించింది.

హార్దిక్ అదరహో



- వైస్ కెప్టెన్ అజేయ అర్థ సెంచరీ
- రాణించిన పంత్, దూబె, కోహ్లి
- బంగ్లాదేశ్‌పై భారత్ 196/5
- ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024

నవతెలంగాణ-నార్త్‌సౌండ్

హార్దిక్ పాండ్య (50 నాటౌట్, 27 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులు) అజేయ అర్థ సెంచరీతో కదం తొక్కాడు. విరాట్ కోహ్లి (37, 28 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సలు), రిషబ్ పంత్ (36, 24 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సలు) సహా శివం దూబె (34, 24 బంతుల్లో 3 సిక్సలు) విలువైన ఇన్నింగ్స్‌లు నమోదు చేశారు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ సూపర్8 గ్రూప్-1లో బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్దీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 196 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. ఈ గ్రౌండ్‌లో జరిగిన టీ20ల్లో ఇదే అత్యధిక స్కోరు కావటం విశేషం. బంగ్లాదేశ్ బౌలర్లలో హసన్ షకిబ్ (2/32), రిషద్ (2/43) రెండేసి వికెట్లు పడగొట్టారు.

కలిసికట్టుగా కొట్టారు : టాస్ నెగ్గిన బంగ్లాదేశ్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. బౌలర్లకు అనుకూలించే పిచ్‌పై బ్యాటింగ్‌కు వచ్చిన భారత్‌కు ఓపెనర్లు శుభారంభం అందించారు. కెప్టెన్ రోహిత్ శర్మ (23, 11 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) ధనాధన్ దూకుడు ప్రదర్శించాడు. కోహ్లి (37) నెమ్మదిగా ఆడినా రోహిత్ దూకుడుతో తొలి వికెట్‌కు 39 పరుగుల భాగస్వామ్యం జోడించాడు. షకిబ్ ఓవర్లో భారీ షాట్‌కు వెళ్లిన రోహిత్ నిష్క్రమించినా.. రిషబ్ పంత్ (36) తోడుగా కోహ్లి ఇన్నింగ్స్‌ను నడిపించాడు. ఈ జోడీ 27 బంతుల్లో 32 పరుగులు నమోదు చేసింది. అప్పటికే మూడు సిక్సర్లు బాదిన ఉత్సాహంలో హసన్ షకిబ్ ఓవర్లో క్రీజు వదిలొచ్చిన కోహ్లి వికెట్లను కోల్పోయాడు. అదే ఓవర్లో సూర్యకుమార్ యాదవ్ (6) సైతం అవుటయ్యాడు. దీంతో భారత ఇన్నింగ్స్‌లో వేగం కాస్త మందగించింది. అయినా, పంత్ సహజశైలిలో రెచ్చిపోయాడు. విలక్షణ షాట్లతో పరుగులు పిండుకున్నాడు. రెండు సిక్సర్లు, నాలుగు ఫోర్లతో అలరించినా.. రివర్స్ స్వీప్‌కు ప్రయత్నించి వికెట్ పారేసుకున్నాడు. క్రీజులో నిలదొక్కుకునేందుకు సమయం తీసుకున్న శివం దూబె (34) స్పిన్నర్లపై విరుచుకుపడ్డాడు. మూడు సిక్సర్లతో చెలరేగాడు. ఇక ఇన్నింగ్స్‌కు వైస్ కెప్టెన్‌కు హార్దిక్ పాండ్య (50 నాటౌట్) అదిరే ముగింపు అందించాడు. 180 పరుగులు చేసేలా కనిపించిన భారత్‌కు 196 పరుగుల భారీ స్కోరు అందించాడు. ముస్తాఫిజుర్ రెహమాన్ వేసిన చివరి ఓవర్లో బౌండరీల మోత మోగించిన పాండ్య 27 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించాడు. అక్షర్ పటేల్ (3 నాటౌట్) సమయోచిత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు.



స్కోరు వివరాలు :

భారత్ ఇన్నింగ్స్ : రోహిత్ శర్మ (సి) అలీ (బి) షకిబ్ అల్ హసన్ 23, విరాట్ కోహ్లి (బి) హసన్ షకిబ్ 37, రిషబ్ పంత (సి) హసన్ షకిబ్ (బి) రిషద్ 36, సూర్యకుమార్ యాదవ్ (సి) లిటన్ దాస్ (బి) హసన్ షకిబ్ 6, శివం దూబె (బి) రిషద్ 34, హార్దిక్ పాండ్య నాటౌట్ 50, అక్షర్ పటేల్ నాటౌట్ 3, ఎక్స్‌ట్రాలు : 7, **మొత్తం :** (20 ఓవర్లలో 5 వికెట్లు) 196.

వికెట్ల పతనం : 1-39, 2-71, 3-77, 4-108, 5-161.

బౌలింగ్ : మెహిది హసన్ 4-0-28-0, షకిబ్ అల్ హసన్ 3-0-37-1, హసన్ షకిబ్ 4-0-32-2, ముస్తాఫిజుర్ 4-0-48-0, రిషద్ 3-0-43-2, మహ్మదుల్లా 2-0-8-0.

తేజస్‌కు సిల్వర్

వరల్డ్ అథ్లెటిక్స్ మీట్

జెనీవా : ప్రపంచ అథ్లెటిక్స్ మీట్‌లో భారత అథ్లెట్ సిల్వర్ మెడల్ సాధించాడు. పురుషుల 110 మీటర్ల హార్డిల్స్‌లో తేజస్ శిర్సె సత్తా చాటాడు. 21 ఏండ్ల తేజస్ ఈ విభాగంలో 13.60 సెకండ్లలో రేసును ముగించి రెండో స్థానంలో నిలిచాడు. కొలంబియా అథ్లెట్ 13.49 సెకండ్లతో పసిడి పతకం సాధించాడు. మహిళల లాంగ్‌జంప్‌లో శాలిని సింగ్ నాల్గో స్థానంతో సరిపెట్టుకుంది.

ఫీల్ గుడ్ లవ్ స్టోరీ

ఓ డిఫరెంట్ కంటెంట్‌తో 'ప్రణయ గోదారి' అనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. పిఎల్ విఘ్నేష్ దర్శకత్వంలో ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందుతోంది. ఈ సినిమాలో కమెడియన్ అలీ ఫ్యామిలీ నుంచి వచ్చిన నటుడు సదన్, ప్రియాంక ప్రసాద్, సునీల్ రావినూతల, 30 ఇయర్స్ పృథ్వీ, సాయి కుమార్ ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు.

గ్రూప్ దశ మ్యాచుల్లో ఆకట్టుకునే ప్రదర్శన చేసిన ఆతిథ్య అమెరికా (యుఎస్ఏ) సూపర్8లో అగ్ర జట్ల ముందు నిలువలేకపోతుంది!. తొలుత దక్షిణాఫ్రికా, ఇప్పుడు వెస్టిండీస్‌లు అమెరికాపై అలవోక విజయం సాధించాయి. సూపర్8లో రెండు పరాజయాలు చవిచూసిన అమెరికా సెమీఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది. తొలి మ్యాచ్‌లో సఫారీ చేతిలో ఓడినా.. అమెరికాపై 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన ఆతిథ్య వెస్టిండీస్ సెమీస్ రేసులో నిలిచింది.

విండీస్ రేసులోనే!

- అమెరికాపై 9 వికెట్ల తేడాతో గెలుపు
- రాణించిన హోప్, రోస్టన్ ఛేజ్
- అమెరికా 128/10, వెస్టిండీస్ 130/1



నవతెలంగాణ-బ్రిడ్జ్‌టౌన్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్ రేసులో ఆతిథ్య వెస్టిండీస్ ఆశలు సజీవంగా నిలుపుకుంది. సూపర్8 గ్రూప్-2లో శనివారం అమెరికాపై 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన కరీబియన్లు నెట్‌రన్‌రేట్‌ను సైతం భారీగా మెరుగుపర్చుకున్నారు. స్వల్ప ఛేదనలో ఓపెనర్ షాయ్ హోప్ (82 నాటౌట్, 39 బంతుల్లో 4 ఫోర్లు, 8 సిక్సలు) అజేయ అర్థ సెంచరీతో విశ్వరూపం చూపించాడు. 10.5 ఓవర్లలోనే వెస్టిండీస్ లాంఛనం ముగించింది. తొలుత బ్యాటింగ్ చేసిన అమెరికా 19.5 ఓవర్లలో 128 పరుగులకు కుప్పకూలింది. స్పిన్నర్ రోస్టన్ ఛేజ్ (3/19), పేసర్ ఆండ్రీ రసెల్ (3/31) మూడేసి వికెట్ల మ్యాజిక్‌తో అమెరికాను వణికించారు. యుఎస్ఏ తరఫున ఆండ్రియస్ గౌస్ (29, 16 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), నితీశ్ కుమార్ (20, 19 బంతుల్లో 2 ఫోర్లు), మిలింద్ కుమార్ (19, 21 బంతుల్లో 1 ఫోర్) రెండెంకల స్కోరుతో ఆదుకున్నారు. మూడు వికెట్ల మాయ చేసిన రోస్టన్ ఛేజ్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

హోప్ ధనాధన్ : 129 పరుగుల ఛేదనలో విండీస్ ఓపెనర్ షాయ్ హోప్ (82 నాటౌట్) విశ్వరూపం చూపించాడు. ఎనిమిది సిక్సరుల, నాలుగు ఫోర్లతో అమెరికా బౌలర్లను దంచికొట్టాడు. మరో ఓపెనర్ జాన్సన్ చార్లెస్ (15, 14 బంతుల్లో 2 ఫోర్లు) నెమ్మదిగా ఆడినా.. హోప్ దూకుడు చూపించాడు. పవర్‌ప్లేలో విండీస్ 58 పరుగులే చేసినా.. ఆ తర్వాత అసలు కథ మొదలైంది. నాలుగు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 26 బంతుల్లో అర్థ సెంచరీ సాధించిన హోప్ ఆ తర్వాత మరింత రెచ్చిపోయాడు. నికోలస్ పూరన్ (27 నాటౌట్, 12 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సలు) సైతం రాణించాడు. 10.5 ఓవర్లలోనే 130 పరుగులు చేసిన వెస్టిండీస్ మరో 55 బంతులు మిగిలి ఉండగానే లాంఛనం ముగించింది.

అమెరికా విలవిల : టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన అమెరికాను విండీస్ బౌలర్లు విలవిల్లాడించారు. ఇన్నింగ్స్ రెండో ఓవర్లోనే ఓపెనర్ స్టీవెన్ టేలర్ (2)ను అవుట్ చేసిన రసెల్.. యుఎస్ఏ పతనానికి నాంది పలికాడు. ఆండ్రియస్ గౌస్ (29), నితీశ్ కుమార్ (20) రెండో వికెట్‌కు 48 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. కానీ ఈ జోడీ స్వల్ప వ్యవధిలో నిష్క్రమించటంతో అమెరికా కష్టాలు ఎక్కువయ్యాయి. స్పిన్నర్ రోస్టన్ ఛేజ్ వరుసగా వికెట్లు పడగొట్టి అమెరికాను కోలుకోలేని దెబ్బతీశాడు. ఆరోన్ జోన్స్ (11), కోరే అండర్సన్ (7), హర్మీత్ సింగ్ (0) నిరాశపరిచారు. మిలింద్ కుమార్ (19), వాన్ (18), అలీ ఖాన్ (14)లు అమెరికాకు మూడెంకల స్కోరు అందించగలిగారు. 19.5 ఓవర్లలో 128 పరుగులకే అమెరికా కుప్పకూలింది. రసెల్, ఛేజ్‌లు చెరో మూడు వికెట్లు పడగొట్టారు.

మహిళా ఆర్చర్ల హ్యాట్రిక్

ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్ 3

న్యూఢిల్లీ : భారత మహిళల ఆర్చరీ త్రయం వెన్నం జ్యోతి సురేఖ, అదితి స్వామి, పర్నీత్‌కౌర్ హ్యాట్రిక్ కొట్టారు. 2024 ఆర్చరీ ప్రపంచకప్‌లో తీన్‌మార్ మోగించారు. వరుసగా ప్రపంచకప్ మూడో స్టేజ్‌లో స్వర్ణం సాధించారు. మహిళల టీమ్ కాంపౌండ్ విభాగంలో శనివారం జరిగిన పసిడి వేటలో ఈస్టోనియా ఆర్చర్లను మనోళ్లు ఓడించారు. 232-229తో పసిడి పోరులో పైచేయి సాధించారు.

వరుసగా మూడో బంగారు పతకం సాధించి రికార్డు నెలకొల్పారు.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.